


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 337, పేజీలు - 08

ఆదివారం, మార్చి 24, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## పార్టీ మార్పు ప్రజలను మోసం చేయడమే

### - ఫిరాయింపుల నిరోధక చట్టం ఎందుకు నిర్వీర్యం అయింది.?






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయ పరిస్థితి చూసిన వారికి ఇప్పటి వరకూ బీఆర్ఎస్ లో పదేళ్ల అధికార పార్టీ నేతలుగా ఉన్న వారు రేపటి నుంచి కాంగ్రెస్ పార్టీ అంటే మళ్లీ అధికార పార్టీ నేతలుగా చెలామణి అవబోతున్నారు. వారికి పార్టీ ముఖ్యం కాదు. అధికార పార్టీ అనే ట్యాగ్ ముఖ్యం. అయితే వారు గెలిచింది ప్రస్తుతం చేరుతున్న పార్టీకి వ్యతిరేకంగా. మరి ప్రజల సంగతేంటి.? వారి తీర్పును వీరు ధిక్కరిస్తున్నట్లేగా.? మోసం చేస్తున్నట్లే కదా అన్న ప్రశ్నలకు తావు లేదు. ఎందుకంటే అంతకు ముందు కేసీఆర్ అలాగే చేశారంటున్నారు. ఎవరిపైనా అనర్హతా వేటు పడలేదు. హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ధిక్కరించగానే ఆరుగురిపై అనర్హతా వేటు వేశారు. కానీ అదే కాంగ్రెస్ లో చేరితే తెలంగాణలో వేటు పడటం లేదు. అంటే ఇక్కడే పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం పూర్తిగా ఫెయిలయిందని అర్థం అనుకోవచ్చు.

### దారి తప్పిన ఫిరాయింపుల నిరోధక చట్టం లక్ష్యం

ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం ప్రభుత్వాలను మార్చడం. ప్రజాభిప్రాయానికి విలువ లేదు. ప్రజాస్వామ్యానికి అర్థం లేదు. చేతిలో ఉన్న వ్యవస్థల్ని ఉపయోగించుకోవడం అడ్డ దిడ్డంగా ప్రభుత్వాల్ని మార్చేయడం రాజకీయ పార్టీల్ని నిర్వీర్యం చేయడానికి ఫిరాయింపులు ప్రోత్సహించడం కామన్ గా మారింది. ఫిరాయింపుల చట్టంలోని లొసుగుల్ని వాడుకుంటూ అధికారంలో ఉన్న పార్టీలు పొలిటికల్ సర్జికల్ స్ట్రైక్స్ చేస్తున్నాయి. అధికారం చూపించి భయపెట్టడం లేదా ప్రలోభ పెట్టడం ద్వారా ఎమ్మెల్యేల్ని ఆకర్షిస్తున్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ప్రభుత్వాలను ఎన్నుకునే విధానం ప్రజాస్వామ్యం. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్. ప్రజలు ఎమ్మెల్యేలు, ఎంపీల్ని ఎన్నుకుంటే వారు పాలకుల్ని ఎన్నుకుంటారు. ఈ ప్రజాస్వామ్య లోపాలు ఇబ్బందుల గురించి చర్చించాలంటే చాలా పెద్ద టాపిక్ అవుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో అసలు లోపం రాజకీయ పార్టీల దగ్గరే కనిపిస్తోందని చెప్పుకోవచ్చు. ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చిందని తెలిసినా అనుకూలంగా మార్చుకోవడంలో రాజకీయ పార్టీలు రాటుదేలిపోతున్నాయి. దీనికి వారికి ఒకే ఒక్క ఆయుధం అవసరం అవుతోంది. అదే అధికారం.

### చట్ట ప్రకారమే అంతా జరుగుతున్నాయి

ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చినప్పటికీ చాలా సందర్భాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఇటీవలి కాలంలో ఏర్పడ్డాయి. చాలా రాష్ట్రాల్లో విపక్ష పార్టీల నేతలు , ఎమ్మెల్యేలు అధికార పార్టీల్లో చేరిపోయారు. ఎవరూ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని బీజేపీ ఉల్లంఘించడం లేదు. ఆ చట్టానికి చిక్కకుండా రాజకయం చేస్తున్నారు. మూడింట రెండు వంతుల మందిని విలీన చేసుకోవడం ఓ విధానం అయితే ప్రభుత్వాన్ని కూలదోయడానికి కావాల్సినంత మంది ఎమ్మెల్యేల్ని ఆకర్షించి రాజీనామాలు చేయించడం మరో మార్గం. ప్రభుత్వం మైనార్టీలో పడిపోయి బలాన్ని నిరూపించుకోలేక వైదొలగాల్సిన పరిస్థితి కల్పిస్తున్నారు. ఇందులో ఎక్కడా రాజ్యాంగ 6లో ▶

## అరెస్ట్‌ని సవాల్ చేస్తూ హైకోర్టుని ఆశ్రయించిన కేజ్రీవాల్

### - తక్షణమే విడుదల చేయాలని పిటిషన్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** అరెస్ట్‌ని సవాల్ చేస్తూ అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టులో అరవింద్ కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. అత్యవసరంగా విచారణ జరపాలని కోర్టుని కోరారు. ఈడీ కస్టడీ అక్రమం అంటూ అందులో ప్రస్తావించారు. తక్షణమే తనను విడుదల చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. మార్చి 24వ తేదీన విచారణ జరపాలని కోరారు. ఈడీ కస్టడీలోకి తీసుకోకుండా కేజ్రీవాల్ ప్రయత్నించినప్పటికీ రౌజ్ అవెన్యూ కోర్టు మాత్రం షాక్ ఇచ్చింది. ఈడీ కస్టడీకి అనుమతినిచ్చింది. ఈ నెల 28వ తేదీ వరకూ కస్టడీలో ఉంచేందుకు అంగీకరించింది. ముందు తీర్పుని రిజర్వ్‌లో ఉంచిన కోర్టు ఆ తరవాత ఉన్నట్టుండి ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతానికి కేజ్రీవాల్ ఈడీ కస్టడీలో ఉన్నారు. లిక్కర్ స్కామ్ కేసులో విచారణ ఎదుర్కొంటున్నారు. దీన్ని సవాల్ చేస్తూనే ఆయన హైకోర్టుని ఆశ్రయించారు. అరెస్ట్‌తో పాటు ఆయన రిమాండ్ ఆర్డర్‌నీ సవాల్ చేశారు. లిక్కర్ పాలసీ స్కామ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ని ఈడీ అధికారులు మార్చి 21న అరెస్ట్ చేశారు. ఆరు రోజుల రిమాండ్‌కి తరలించారు. ఈ రిమాండ్‌నీ కేజ్రీవాల్ 6లో ▶

## మీకసలు సిగ్గుందా.?

- వైజాగ్ డ్రగ్స్ వ్యవహారంపై షర్మిల రియాక్షన్
- ఆసియాలోనే అతిపెద్ద డ్రగ్ డీల్
- ఆ మూడు పార్టీలకు సిగ్గుందా అని ప్రశ్న
- ఏపీని ఉడ్తా ఆంధ్రప్రదేశ్‌గా మార్చారంటూ విమర్శలు

6లో ▶



## వైసీపీ మేనిఫెస్టోలో కీలకాంశాలు

### - రాష్ట్రం దశ-దిశ మార్చేలా

**అమరావతి (ప్రశ్న న్యూస్)** అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల రణరంగానికి సిద్ధమైంది. ఇదివరకు నిర్వహించిన సిద్ధం బహిరంగ సభలకు కొనసాగింపుగా జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుట్టనున్నారు ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టనున్నారు. దీనికి మేమంతా సిద్ధం అని పేరు పెట్టిన విషయం తెలిసిందే. ఈ నెల 27వ తేదీన బస్సుయాత్ర ప్రారంభం కాబోతోంది. అదే రోజున కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో బహిరంగసభను ఉద్దేశించి ప్రసంగిస్తారు జగన్. 28న నంద్యాల, 30న ఎమ్మిగనూరు, అనంతపురం జిల్లా గుత్తిలో ఈ సభలు ఏర్పాటయ్యాయి. ఆయా ప్రాంతాల్లో రోడ్ షోలు, బహిరంగ సభల్లో 6లో ▶



## ఎంపీ ఎన్నికలకు గులాబీ టీం రెఢీ

### - 16 స్థానాలకు అభ్యర్థులు ప్రకటన
### - పూర్తి జాబితా ఇదే

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రెండు సార్లు అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ లక్ష్యంగా బరిలోకి దిగిన బీఆర్ఎస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో అనుకోని షాక్ తగిలిన సంగతి తెలిసిందే. అంచనాలు తలకిందులవుతూ బీఆర్ఎస్ ఓటమి పాలు కాగా కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకుంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు గాలివాటమేనని నిరూపించేందుకు గులాబీ పార్టీ సిద్ధమైంది. శాసనసభ ఎన్నికల్లో చేదు ఫలితాలు ఎదురైనా పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది. మెజార్టీ స్థానాలను కైవసం చేసుకొని తమ ఓటమి తాత్కాలికమేనని నిరూపించేందుకు వ్యూహాలు రచిస్తోంది. అందులో భాగంగా వ్యూహాత్మకంగా అభ్యర్థులను ఎంపిక చేసింది. ఇప్పటికే 13 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్ తాజాగా మరో మూడు స్థానాలకు అభ్యర్థులను ఫైనల్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కీలకమైన సికింద్రాబాద్ స్థానం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌ను బరిలోకి దింపుతోంది. ఇక నల్గొండ స్థానం నుంచి సీనియర్ నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డిని ఫైనల్ చేశారు. భువనగిరి స్థానం నుంచి బీజేపీ బీసీ సామాజికి వర్గానికి చెందిన బూర నర్సయ్య గౌడ్‌కు అవకాశం ఇవ్వగా కాంగ్రెస్ కూడా బీసీని బరిలోకి దింపాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బలమైన సామాజిక వర్గానికి చెందిన క్యామ మల్లేష్ పేరును ఖరారు చేశారు. ఖమ్మం, మహబూబాబాద్, మహబూబ్ నగర్, స్థానాలకు సిట్టింగ్ ఎంపీలైన నామా నాగేశ్వర్ రావు, మాలోత్ కవిత, మన్నె శ్రీనివాస్ రెడ్డి పేర్లను ఖరారు చేశారు. చేవెళ్ల స్థానం నుంచి బలమైన ముదిరాజ్ 6లో ▶

## నేను చేరలేని దూరం కాదు, దొరకనంత దుర్గం కాదు

### - సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సామాన్య ప్రజలకు తాను నిత్యం అందుబాటులో ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో సీఎం మాదిరి కాకుండా తాను నిత్యం ప్రజల సమస్యలు వింటానని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ మేరకు శనివారం ఆసక్తికర ట్వీట్ చేశారు. రాష్ట్రంలోని వివిధ 6లో ▶



## ఉన్నతాధికారుల మెడకు ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు

- ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ సహా నలుగురి ఇళ్లలో సోదాలు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనాలు
- ఎస్ఐబీలో ఓఎస్డీ సొంత సైన్యం
- విదేశాల నుంచి అత్యాధునిక పరికరాలు కొనుగోలు

6లో ▶



## త్యాగం చేసిన వాళ్లను మరువం

### - వర్క్ షాప్‌లో చంద్రబాబు హామీ

**అమరావతి (ప్రశ్న న్యూస్)** పొత్తుల్లో భాగంగా సీట్లు కోల్పోయిన వారికి , త్యాగం చేసిన సీనియర్లకు చంద్రబాబు హామీ ఇచ్చారు. కొంత మంది నేతలకు సీట్లు ఇవ్వలేకపోవచ్చు కానీ, వాళ్లు చేసిన త్యాగాన్ని నేను మరువలేను అన్నారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్రం కోసం దేశం కోసం జట్టు కట్టాం. సంప్రదాయ రాజకీయాలు ఉండుంటే మనం కూడా ట్రెడిషనల్ పాలిటిక్స్ చేసేవాళ్లమన్నారు. వైసీపీ ఓడిపోకుంటే రాష్ట్రం నాశనం అవుతుందని పవన్ కల్యాణ్ భావించారు. ఓటు చీలకూడదని పవన్ సంకల్పం తీసుకున్నారని తెలిపారు. పొత్తులతో పొత్తుల్లేకుండా కూడా పోటీ చేశామని గుర్తు చేశారు. మూడు పార్టీలు కలసి పోటీ చేయడం వల్ల పొత్తుల వల్ల కొందరికి టిక్కెట్లు ఇవ్వలేకపోయాం అన్నారు. మూడు పార్టీల్లోనూ పోరాడిన వాళ్లున్నారు. పొత్తుల వల్ల టీడీపీ కోసం పని చేసిన 31 మంది నేతలకు టిక్కెట్లు ఇవ్వలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక పొత్తులతో సంబంధం లేకుండా కొందరి సీనియర్లకు కూడా టిక్కెట్లు



ఇవ్వలేకపోయామని పెట్టిన అభ్యర్థులు గెలిచేలా బేరీజు వేసుకునే మూడు పార్టీల అభ్యర్థులను నిలబెడుతున్నాం అన్నారు. పార్టీ పరంగానే కాకుండా సొంతంగా ఓట్లేయించుకునే అభ్యర్థులను ఎంచుకున్నాం అని తెలిపారు చంద్రబాబు సోషల్ ఇంజనీరింగ్ చేపట్టాం బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఇచ్చేలా 6లో ▶

## విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలు

### - గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రభుత్వయి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలపై రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కారుణ్య నియామకాలకు బ్రేక్ వేస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న విధాన నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. విధి నిర్వహణలో ఉంటూ చనిపోయినవారి పిల్లలకు కారుణ్య నియామకాలు ఇవ్వకుండా గత ప్రభుత్వంలో మార్చి 4, 2020న జరిగిన 42వ బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అందుకు అనుగుణంగా ఏప్రిల్ 29, 2020న విడుదల చేసిన ఉత్తర్వులను తాజాగా రేవంత్ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. రేవంత్ ప్రభుత్వం తాజా నిర్ణయంతో కారుణ్య నియామకాలకు లైన్ క్లియర్ కానుంది. గత ప్రభుత్వంలో కారుణ్య నియామకాల కోసం వచ్చిన దరఖాస్తులను 6లో ▶

## ఇసుక తవ్వకాలపై ప్రభుత్వం కీలక నిర్ణయం

### - కలెక్టర్లకు కీలక ఆదేశాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ )** రాష్ట్రంలో ఇసుక తవ్వకాలపై ప్రభుత్వం శనివారం కీలక ఆదేశాలు జారీ చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో స్థానికంగా నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా 6లో ▶



# ఘనంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్
# పల్లెర్ల రవీందర్ గుప్త జన్మదిన వేడుకలు

**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** బర్త్ డే కేక్ కట్ చేసి శాలువాలతో సన్మానించి సత్కరించిన చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఉదయం ఆయన స్వగృహంలో కాంగ్రెస్ నాయకులు చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజు అధ్వర్యంలో ప్రముఖులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజు బర్త్ డే భాయ్ పల్లెర్ల రవీందర్ గుప్త చే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ జానకిరామ్ సి.అర్, తూప్రాన్ లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, లయన్ డాక్టర్ ఎం.డి అఫ్సర్, రాము, రవి, ఆకుల రమేష్, గడ్డం ప్రశాంత్ కుమార్ లు కేక్ కట్ చేసి శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపల్ 6వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ శ్రీమతి పల్లెర్ల జ్యోతీ రవీందర్ గుప్త జన్మ దినోత్సవం సందర్భంగా తూప్రాన్ పట్టణం తో పాటు పుట్టి పెరిగిన సొంత గ్రామం చందాయిపెట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజు తన మిత్ర బృందం తో కలిసి రవి సెట్ జన్మదిన వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా సంతోషంగా ఉందని అన్నారు. ఒక సంవత్సరం పూర్తయి తరువాత సంత్సరంలో అడుగు పెట్టె సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఈ జన్మదిన ఉత్సవాన్ని జరుపుకోవడం విశేషం అన్నారు. ఈ పుట్టిన రోజున కేక్ కట్ చేయడం, చుట్టూ దీపాలు వెలిగించిన కేకును కోసి తోటి వారికి పంచడం వల్ల జీవితంలో మరపురాని అనుభూతి కలుగుతుంది అని అన్నారు. తాము కూడా ఇదే విధంగా రవి సెట్ పుట్టిన రోజు వేడుకలను



నిర్వహించామన్నారు. తమ పుట్టిన రోజు నాడు తోటి విద్యార్థులకు, స్నేహితులకు, ఉపాధ్యాయులకు, బంధువులకు మిఠాయిలు పంచి పెట్టి వేడుకలు ఘనంగా జరుపుకుంటారని అన్నారు. రవీందర్ గుప్త వచ్చిన వారందరి నుంచి పుట్టిన రోజు శుభాకాంక్షలు పొందడం వారి పూర్వ జన్మ సుకృతం అని తెలిపారు. తల్లిదండ్రులు నుంచి ఇంకా ఆప్తులైన పెద్దల నుంచి ఆశీస్సులు అందుకోవడం శుభసూచకం అన్నారు. తూప్రాన్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తన్మయత్మంతో ముక్త కంఠంతో హ్యాపీ బర్త్ డే టు యు రవి సెట్ అంటి చేసిన అపూర్వమైన సంఘటన మర్చలేనిధి. తూప్రాన్ లో ప్రత్యేకంగా తయారు చేయబడిన కేక్ పై హ్యాపీ బర్త్ డే టు యు రవి సెట్ అని అక్షరాలతో అలంకరించబడి ఉన్న కేక్ ను సాంప్రదాయకంగా మ్యాజిక్ లైట్ వెలిగించి విజయవంతంగా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లయన్ జానకిరామ్, తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజు, లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, లయన్ డాక్టర్ అఫ్సర్, రాము, రవి, ఆకుల రమేష్, గడ్డం ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు బ్రిటిష్, నేడు బీజేపీ నుండి దేశాన్ని కాపాడుకుందాం.

**- సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** దేశంకోసం ఆ నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించి మహానుభావులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ప్రాణాలు అర్పించారు, ఎంతో మంది పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్యం నేడు మతోన్మాద బీజేపీ చేతిలో మగిపోతుందని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. శనివారం నర్సాపూర్ కేంద్రంలో మహనీయుల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాడు దేశాన్ని దోచుకునేందుకు వచ్చిన బ్రిటిష్ ప్రభుత్వం ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేస్తే ఎందరో మహానుభావులు వారీ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశానికి కచ్చితంగా స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కావాలని పోరాటాలు నిర్వహించారని గుర్తుచేశారు. స్వాతంత్ర పోరాటంలో అనేకమంది యువ నాయకులు మార్గదర్శకంగా పోరాటాలు నిర్వహించి, దేశానికి ఎప్పుడూ ఎలాంటి ప్రమాదకరమైన సంఘటలు వచ్చిన మలగనే మీరు పోరాటాలు నిర్వహించాలని పోరాట పాఠాలు నేర్పిన గొప్ప వ్యక్తులు రాజ్ గురు, భగత్ సింగ్, సుఖ్ దేవ్ అన్నారు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని కూని చేస్తూ మతోన్మాద విధానాలు అవలంబిస్తూ ప్రజలలో చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. ఆనాడు దేశంకోసం పోరాటం చేసిన వారిలో అని కుల మతాలకు సంబంధం లేకుండా ఉన్నారని అన్నారు. కానీ మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కులం, మతం, ప్రాంతం, జాతి, లంగం అంటూ అనేక ఎచుతగులు చూపిస్తూ ప్రజలలో ఐక్యత దేబతిస్తుందని మండిపడ్డారు. దేశ ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ఏవిధంగా బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాట పాఠాలు నెమరు వేసుకొని నేడు బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం ప్రతి ఒక్కరూ నాడుం బింగించలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు దాడిగా నరేష్, తలారి శ్రీకాంత్, నరేష్, కుమార్, మహిపాల్, రాజిరెడ్డి, శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలే..

**జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**







**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని మండలం సూరయ్యపల్లి శివారులో ఎండిపోయిన పంటలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల నీళ్లు తరలించుకుపోతున్నారని, స్థానిక రైతులకు చుక్క నీళ్లు ఇవ్వడం లేదని అప్పటి ప్రభుత్వాన్ని బదానం చేసిన కాంగ్రెస్ నాయకులు, పాలకులు ఈనాడు వాళ్ల ప్రభుత్వంలో నీళ్ల వాటాను ఎందికస్తలేరని ఆయన ప్రశ్నించారు. వర్షాకాలంలో పంటలు సాగు చేసిన రైతులకు యాసంగి పంటకు అవసరమైన సాగునీరు అందిస్తామని ప్రకటనలు చేశారని, స్థానిక నాయకులు తమ నాయకుడు అధికారులతో మాట్లాడాడని, ఇక నీళ్లు వస్తాయని ప్రచారం చేయడంతో రైతులు గంపెడంత ఆశతో పంటలు సాగుచేసుకున్నారని అన్నారు. తీరా సమయానికి ఒక్క చుక్క నీళ్ల అందించడం లేదని, నీళ్లు లేక పంటలు ఎండిపోతుంటే రైతులు ఆగమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక సాగునీటి ఇబ్బందులు ఉండవని చెప్పిన నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత యాసంగికి నీళ్లు ఇవ్వకుండా రైతులను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినట్లుగానే నీళ్లు రాక పంటలు ఎండిన రైతులకు సైతం నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- జిల్లా పరిశ్రమల మేనేజర్ కృష్ణ మూర్తి**



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )**స్థానిక కావేరి ఐరన్ స్టీల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ శంకరంపేట్( %=%) వారి అధ్వర్యంలో లో శనివారం ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ కృష్ణ మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు వజ్రయుధం అని ,ఓటు హక్కు ప్రతి ఒక పౌరుడు వినియోగించుకోవాలన్నారు.ఓటు హక్కు అందరికీ సమానం అని అన్నారు. ఓటు వేయడం వల్ల మాత్రమే దేశం లో మార్పు సాధ్యం అన్నారు . ఉద్యోగుల తో ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో పరిశ్రమ యాజమాన్యం,పరిశ్రమ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో

## వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మాదాపూర్ లోనీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు బెంగళూరు నుండి విచ్చేసిన ప్రముఖ భరతనాట్య కళాకారిణి కుమారి గుణశ్రీ నర్తన గణపతిమ్, రారవెను, శృంగారలహరి, మరకతమణిమయ అంశాలను ప్రదర్శించి మెప్పించారు.హైదరాబాద్ కి చెందిన సుభాషిణి గిరిధర్, తన శిష్యబృందం చే భరతనాట్య ప్రదర్శనలో గణేశా,కార్తికేయ,నటేశ కౌతం, కాళీ కౌత్వం,నగుమోము,కాలై థూకి,తిల్లాన అంశాలను సుభాషిణి గిరిధర్,సుధీతి,అనన్య, మాన్విత, అన్విక,మీరా,వైభవిలు ప్రదర్శించి చూపరులను ఎంతగానో మెప్పించారు.

## మంథని నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమలు

**290 పోలింగ్ కేంద్రాలు**

**2,39,108 మంది ఓటర్లు**

**మే 13 న పార్లమెంట్ ఎన్నికలు**

**మంథని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ హనుమ నాయక్**




**మంథని (ప్రశ్న న్యూస్ )** పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మంథని నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమలు ప్రారంభమైందని మంథని ఆర్డీఓ, పార్లమెంట్ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ వి. హనుమ నాయక్ తెలిపారు. మంథని నియోజకవర్గంలో 290 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నూతనంగా పారుపల్లి దగ్గరలోని శాత్రజు పల్లిలో, పాలకుర్తి ప్రాంతం లోని భీమ్లా నాయక్ తండాలో నూతన పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేశాం. 37 మంది సెక్టర్ ఆఫీసర్లుగా నియమించాం. 30 మందితో ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు ఏర్పాటు చేశాం. కాటారం, మహా ముత్తారం, మల్హర్ మండలాలలో ఒకటి, రామగిరి, కమాన్ పూర్, మంథని, ముత్తారాం మండలలో ఒకటి, కాళేశ్వరం, పలిమెల ప్రాంతాలలో ఒక్క టీమ్ పని చేస్తుంది. ఏగ్లాస్పూర్, కొయ్యూరు, కాళేశ్వరం వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసాం. 30 మంది సిబ్బంది నిరంతరం పని చేస్తారు. ఈవీఎం మానిటరింగ్, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు అయా మండలాల తహసీల్దార్ లు , మోడల్ కోడ్ కండక్ట్ ఎంపీడీఓ లు పర్యవేక్షిస్తారు. వీడియో, అకౌంట్ టీమ్ లు పర్యటిస్తున్నాయి. సెంటినరీ కాలనీ జే.ఎన్.టి.యూ కళాశాలలో ఈవిఎమ్ లు భద్రపరుస్తాం. కౌంటింగ్ ఇక్కడే జరుగుతుంది. మే 13 న ఎన్నికలు జరుగుతాయి, జూన్ 4 న కౌంటింగ్ జరుగుతుంది. జూన్ 6 వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలు అవుతుంది. ఎన్నికలు సక్రమంగా జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలి. ఎన్నికల నిబంధనల లో భాగంగా రూ. 50 వేలు మించి తీసుకోపోరాదు. అంతకు మించి డబ్బులు దొరికితే సీజ్ చేసి ఐ.టి శాఖ కు అప్పగిస్తాం. 85 సంవత్సరాలు వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్ద ఓటు వేయడానికి దరఖస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఏప్రిల్ -1 వ తేది లోగ దరఖాస్తు అందించాలని కోరారు. మంథని నియోజకవర్గంలో 10 మండలాలలో 1,17,271 మంది పురుషులు,1,21,820 మంది మహిళలు,17 మంది థర్డ్ జెండర్ ఓట్లు కలుపుకుని మొత్తం 2,39,108 ఓట్లు ఉన్నాయని ఆయన తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి.

**ఎర్రవెల్లి ముత్యాలరావు సీఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి.**



మంథని (ప్రశ్న న్యూస్ ) మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యం లో నూతనంగా ఎన్నికైనా మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమ వైస్ చర్మన్ శ్రీపతి బానయ్య లకు పుష్పగుచం అందించి సాల్వతో ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కార్మికులకు సబ్బులు, నూనె, చెప్పులు, బట్టలు రావటం లేదని, నాలుగు నెలలుగా ఏరియర్స్ రావటం లేదని, కార్మికులకు పని ముట్లు ఇవ్వటం లేదని, ఇంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 1వ తేదీ నుండి కార్మికులకు ఒక పూట పని పెట్టుటకు చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, యూనియన్ నాయకుడు వడ్ల కొండ రాజయ్య, చిప్పకుర్తి చందు, సింగరపు గట్టయ్య, తదితరులు పాల్గొన్నారుమున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి.

## మంథని మున్సిపల్ చైర్ పర్సన్ ను సన్మానించిన మండల అధ్యక్షుడు



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని మండల పరిధిలోని మంథని మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన పెంద్రు. రమా సురేష్ రెడ్డిని ఇద్దరు కలసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేసినారు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అడవి శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి వారు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు

## జెరిపేటి జైపాల్ కు తగిన గౌరవ పదవి దక్కింది

**- పుట్ట శ్రీకాంత్ గౌడ్**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ జెరిపేటి జైపాల్ ను బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీకాంత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకులు జెరిపేటి జైపాల్ కు కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని అన్నారు. అర్హులైన వారిని అందలం ఎక్కిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని అంత్యంత వెనుకబడిన వర్గాల వారికి జైపాల్ హయాంలో ఖచ్చితంగా మేలు జరుగుతుందని ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి వంశీకృష్ణ గౌడ్, శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాటా నర్సింహా గౌడ్, దర్గా పాండు పహిల్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ గెలవాలంటే బూత్ స్థాయి అధ్యక్షులే క్రియాశీలక పాత్ర పోషించాలి

**- చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ఈరోజు చందానగర్ డివిజన్ పరిధిలోని క్రిస్టల్ గార్డెన్స్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బూత్ స్థాయి నాయకులు,కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేపు జరగబోయే చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, అన్ని నియోజకవర్గాల్లో పోటీచేసిన అభ్యర్థులు వారి మండలాల్లో, డివిజన్లలో పూర్తి స్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో కలుస్తూ,మరిన్ని చేరికలతో పార్టీనీ బలోపేతం చేయాలన్నారు,ప్రతి ఒక్కరూ వారి బూతుల్లో ప్రజలను కలుస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలని కోరారు, బూత్ స్థాయి లో పనిచేసే నాయకులు కార్యకర్తలే నా బలం అని అన్నారు. అనంతరం శేరిలింగంపల్లి బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ రోజుకు ఒక గంట సమయం కేటాయించి దేశాభివృద్ధికి, ప్రజలకు కేంద్ర ప్రభుత్వం చేసిన సంస్కరణలు వివరించి చెప్పాలన్నారు,కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ పార్టీల నుండి చేరికలు చేపట్టాలని సూచించారు,గత ఎన్నికల కంటే ఇప్పుడు సమయం ఉందని ప్రతి సీనియర్ నాయకుడు మెజారిటీ ఓట్ల కోసం సరైన ప్రణాళికతో కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్ర రావు,నల్గొండ మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీధర్ బాబు, ప్రభారి శ్రీనివాస్ , రాష్ట్ర నాయకులు నరేష్, కసిరెడ్డి భాస్కర్ రెడ్డి,గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి,సురభి రవీందర్ రావు,నరేందర్ రెడ్డి,రాధాకృష్ణ యాదవ్,హనుమంత్ నాయక్,వరలక్ష్మి,పద్మ ,కో కన్వీనర్ మనిభుషన్, బుచ్చిరెడ్డి, మహిపాల్ రెడ్డి, వసంత్ యాదవ్ ,డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మే 13 న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు



**మంథని( ప్రశ్న న్యూస్ )** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణ పోలీస్ స్టేషన్ నుండి ప్రధాన వీధుల గుండా కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా ఆత్మవిశ్వాసం నింపే అందుకే రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సిఆర్పిఎఫ్, స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని మంథని నియోజకవర్గంలో ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎలాంటి చట్ట వ్యతిరేకమైన పనులు జరిగిన పోలీసులకు తెలియజేయాలని అన్నారు సోషల్ మీడియా ద్వారా గాని లేదా మరే ఇతర మార్గాల ద్వారా రెచ్చగొట్టే పనులు చేయకూడదని చేస్తే కఠిన చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల విధులకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు తెలియజేసినారు

## రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

**-ఎన్ఎంసీ 7వ డివిజన్ కార్పొరేటర్ ప్రణయ**



**కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని నిజాంపేట్ కార్పొరేషన్ 7వ డివిజన్ కార్పొరేటర్ శనిగల ప్రణయ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజినీ, వారి కుమార్తె, వారి సోదరిలు కలిసి శనివారం కార్పొరేటర్ ప్రణయను నిజాంపేట్‌లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి

**- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఇందిరానగర్ మస్జీద్ ఈ హాజ దిలావర్ష బేగం మస్జీద్ లో ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం స్థానిక మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 30 రోజులపాటు ముస్లిం లు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని,ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చెయ్యడం ఆచారమని పేర్కొన్నారు. రాబోయే రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, సయ్యద్ అజ్జు, మొహమ్మద్ ఆఫ్జల్, మోహముద్, సత్తర్, గోపాల్ యాదవ్, సుధాకర్ రెడ్డి, రవీందర్, సలీం, రహీం, హసీమ్, షఫీ, ఇబ్బు, షఫీ,ఏక్బల్,అజీమ్, ఫరీద్, ఖాసీం ,నదీమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నపలంగా ఖాళీ చేయమంటే ఎలా.?

**ఇంద్రనగర్ గుడిసెల్లోని నిరుపేద గిరిజనులకు న్యాయం చేయండి**

**- కాంగ్రెస్ నాయకులు రాంచంద్రనాయక్**



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద గిరిజన ప్రజలు బ్రతుకు దెరువు కోసం హైదరాబాద్‌వచ్చి బాచుపల్లి ఇంద్రనగర్‌లోని బైరుని చెరువు సమీపంలో చిన్న గుడిసెలు వేసుకుని కొన్నేళ్లుగా జీవనం గడుపుతుంటే అధికారులు, ప్రజాప్రతినిథులు వారిపై దౌర్జన్యంగా వ్యవహరిస్తూ వెంటనే ఖాళీ చేయాలని బెదిరింపులకు గురిచేయడం మంచిది కాదని కాంగ్రెస్ పార్టీ నిజాంపేట్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు సభావట్ రాంచంద్రనాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో స్పందిస్తూ సుమారు 20 ఏళ్లుగా బాచుపల్లిలోని 20వ డివిజన్ ఇంద్రనగర్ కాలనీ, బైరుని చెరువు సమీపంలో గుడిసెలు వేసుకుని కూలీ పనులు చేసుకుంటూ బ్రతుకులు వెల్లదీస్తున్నారని, ఇప్పుడు అదికారులు ఉన్నపలంగా వారిని ఖాళీ చేయమంటే పిల్లా పాపలతో వారందరూ ఎక్కడికి పోతారని అధికారులను ప్రశ్నించారు. వారికి గతం నుండి డబుల్ బెడ్‌రూమ్ మంజూరు గానీ, ప్రభుత్వ స్థలం గానీ ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకున్నారే తప్ప ఇంత వరకు వారికి ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. ఈ పేద గిరిజనుల విషయమై కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డికి సమస్యలతో కూడిన ఒక వినతిపత్రాన్ని కాలనీవాసులతో కలిసి అందజేసి వారికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అందుకు స్పందించి కొలన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరములుగా టిఆర్ఎస్ పార్టీని నమ్ముకొని ఉన్న మీ అందరికీ మోసం చేయడమే కాకుండా మీకు రావలసినటువంటి డబల్ బెడ్ రూమ్ ప్లాట్లు గాని ఇండ్లు గాని ఇంతవరకు కేటాయించకపోవడం దారుణమని, ఇప్పుడు పేదల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మీ అందరికీ త్వరలోనే న్యాయం జరిగేలాగా ప్రభుత్వ 60 గజాల స్థలమా..? ఇందిరమ్మ ఇండ్లా..? అర్హులైన వారందరికీ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్‌రెడ్డితో పలువురు ఉన్నారు.

## వర్షపు నీటి పొదుపుపై విద్యార్థులకు అవగాహన

**- కోల రవిందర్ ముదిరాజ్**



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** శుక్రవారం ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని సూరారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నార్త్ సిటీ, హైస్కూల్ సూరారం ఎక్స్ రోడ్ నందు సుమారు 500 మంది విద్యార్థులకు వర్షపు నీటిని పొదుపు చేయడంపై పర్యావరణ ప్రేమికుడు, సామాజిక కార్యకర్త కోల రవిందర్ ముదిరాజ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీటిని పొదుపు చేయడంపై వివరించారు. చిన్న పిల్లలకు స్నానం చేయించేటప్పుడు పెద్ద వాటర్ టబ్ లో, కూర్చోబెట్టి స్నానం చేయించి తదుపరి ఆ నీటిని మొక్కలకు వాడే విధంగా, ఇంట్లో అంట్లు తోమేటప్పుడు తోమిన వస్తువులను ఒక బకెట్ నీటిలో ముంచి తదుపరి ఇంకొక బకెట్లో నీటిలో ముంచి తీసినట్లైతే ఆ నీరు మొక్కలకు పోయవచ్చని, ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. బట్టలు ఉతికిన నీటిని కూడా బాత్రూంలో వాడుకోవచ్చు అని ప్రత్యక్షంగా పిల్లలతో చేయించారు. మనం స్నానం చేసేటప్పుడు జగ్‌తో పైన పోసుకునే నీరు 50 శాతం కూడా మన ఒంటిపై పడదని, మన ఇంట్లో నీటిని తాగడానికి చిన్నపాటి గ్లాసులు వాడాలని, పెద్ద గ్లాసులు వాడడం వల్ల నీరు వృధా అవుతుందని, దీనిని గమనించాలని రవిందర్ సూచించారు. దీనిని విద్యార్థులంతా అవగాహన చేసుకున్న తదుపరి భవిష్యత్తులో నీటిని వృధా చేయమని మా బంధువులకు మా తల్లిదండ్రులకు బోధిస్తామని రవిందర్ ముదిరాజ్ విద్యార్థులచే ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు సమయాన్ని కేటాయించి 500 మంది విద్యార్థులకు అవగాహన కల్పించడం చాలా గొప్ప విషయమని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కొనియాడారు.

## బోర్ వెల్ పనులు చేపట్టాలంటే అనుమతులు తప్పనిసరి

**- ఖైరతాబాద్ మండల రెవెన్యూ అధికారులు**



**వెంగళరావు నగర్ ( ప్రశ్న న్యూస్)** బోర్ వెల్ పనులను చేపట్టే అప్పుడు రెవెన్యూ కార్యాలయం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా ఎవరైనా బోర్ వెల్ పనులను చేపడితే చర్యలు తప్పవని ఖైరతాబాద్ మండల రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. వెంగళరావు నగర్ డివిజన్ లోని ఎస్ఆర్ నగర్ వెళ్లే ప్రధాన రహదారిలో రెవెన్యూ కార్యాలయం నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా అక్రమంగా బోర్ వెల్ పనులు నిర్వహిస్తున్నారు. ఇట్టి అక్రమ బోర్ వెల్ పనులపై ఫిర్యాదు అందుకున్న ఖైరతాబాద్ మండల రెవెన్యూ అధికారులు ఘటన స్థలానికి చేరుకొని అక్రమంగా చేపడుతున్న బోర్ వెల్ పనులను నిలిపివేశారు. అలాగే అక్రమంగా బోర్ వెల్ పనులకు ఉపక్రమించిన బోర్ వెల్ లారీ ని కూడా సీజ్ చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ మండల రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ బోర్ వెల్ పనులు ఎవరైనా చేపట్టాలనుకుంటే అందుకు అవసరమైన అనుమతులను సంబంధిత మండల రెవెన్యూ కార్యాలయం నుండి పొందాలని సూచించారు. అనుమతుల ప్రకారమే బోర్ వెల్ పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఆలా కాదని అనుమతులకు విరుద్ధంగా లేదా అనుమతులు తీసుకోకుండా అక్రమంగా బోర్ వెల్ పనులు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గంజాయి తరలిస్తున్న ముఠా అరెస్ట్

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ**




జగిత్యాల(ప్రశ్న న్యూస్)గత కొంతకాలంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న ముఠాను పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగిందని జగిత్యాల జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ వెల్లడించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ నిందితుల వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో గంజాయి ముఠా సభ్యుల కార్యకలాపాలు సంచలనం సృష్టిస్తుండగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో గంజాయి ముఠా కార్యకలాపాలను అతి త్వరగా గుర్తించి నియంత్రించామని ఎస్పీ తెలిపారు. రాయికల్ ఒడ్డెర కాలనీ కి పెనుగొండ గణేష్ ,ఆల్యా నాయక్ తండాకు చెందిన మాలవత్ సతీష్ కుమార్, మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంకు చెందిన రావులకరి నితిన్, రాయికల్ మండలం కుమ్మరిపల్లి కి చెందిన తోట అజయ్ రాయికల్ మండలం ఉప్పు మడుగు గ్రామానికి చెందిన ఆవుల సాగర్ లు ఐదుగురు ముఠా సభ్యులు గంజాయిని తెప్పిస్తూ యువతకు చేరవేస్తున్నట్లు ఎస్పీ వివరించారు. అత్యంత చాకచక్యంగా వారిని పట్టుకుని విచారణ అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఉప కారాగారానికి తరలించినట్లు ఎస్పీ వెల్లడించారు. జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ పర్యవేక్షణలో రూరల్ సిఐ ఆరిఫ్ అలీ ఖాన్, రాయికల్ ఎస్సై అజయ్ సిబ్బందితో కలిసి రాయికల్ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు బైక్ పైన ఇటిక్యాల వైపు వెళ్తుండగా, ప్రభుత్వ కళాశాల వద్ద వారిని పట్టుకొని విచారించగా వారి వద్ద గల కాలేజీ బ్యాగులో 6 కిలోల ఎండు గంజాయి లభించగా, నిందితుల వద్ద నుండి గంజాయి, సెల్ ఫోన్ లు, బైక్ స్వాధీనపరచుకొని విచారించగా గంజాయి సరఫరా చేస్తున్నట్లు నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ సమీపంలోని సీలేరు నుండి గంజాయిని వారు తీసుకువస్తూ ఇక్కడ విక్రయిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. మెట్పల్లి డీఎస్పీ ఉమా మహేశ్వర్ రావు పర్యవేక్షణ లో మెట్పల్లి సీఐ నవీన్, మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ తన సిబ్బంది రేగుంట గొర్రెపల్లి మధ్య గల అటవీ దారిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా నితిన్ అనే వ్యక్తి బైక్ పైన రేగుంట నుండి మల్లాపూర్ వైపు వెళ్తుండగా, అటవీ దారిలో అతనిని పట్టుకొని విచారించగా అతని వద్ద ఎండు గంజాయి లభించినట్లు ఎస్పీ వెల్లడించారు.

నిందితుని వద్ద నుండి గంజాయి, సెల్ ఫోన్, బైక్ స్వాధీన పరచుకొని విచారించగా అతడు చేసిన నేరం ఒప్పుకున్నాడని తెలిపారు. రెండు కేసులలో 10 కిలోల గంజాయిని, రెండు బైక్ లను, 6 సెల్ ఫోన్ లను జప్తు చేసినట్లు తెలిపారు. 10 కిలోల గంజాయిని కొన్ని రాయికల్ కి తీసుకొని వచ్చారని, ఆ 10 కిలోల గంజాయిని గణేష్ ,సతీష్ లు కొంత తాగి మిగతా గంజాయిని నితిన్, అజయ్, సాగర్ , మరికొంత మంది వ్యక్తులకు విక్రయించినట్లు తెలిపారు. నితిన్, అజయ్, సాగర్ లు కొన్న గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి రాయికల్ పరిసర గ్రామాల అమాయక యువకులకు విక్రయించినట్లు వెల్లడించారు. తీసుకు వచ్చిన గంజాయి అయిపోవడంతో, మళ్ళీ విశాఖ సీలేరు వెళ్లి గంజాయిని కొనుక్కోద్దామని అనుకున్నట్లు తెలిపారు. నితిన్, అజయ్, సాగర్ మరికొంత మంది వ్యక్తులు గణేష్ కి డబ్బులు పంపగా, మరలా గణేష్ , సతీష్ లు, నితిన్ అదే బైక్ ను తీసుకుని ఈ నెల 19 న సీలేర్లు కి వెళ్లి అదే వ్యక్తి దగ్గర గంజాయిని కొన్నట్లు వివరించారు. 3 ప్యాకెట్లు గల సుమారు 10 కిలోల గంజాయిని గణేష్ సతీష్ కాలేజీ బాగ్ లో రాయికల్ కి ఈ నెల 21న అర్ధరాత్రి తీసుకొని వచ్చి గణేష్ ఇంటిలో దాచినట్లు పేర్కొన్నారు. అందులో నుండి సుమారు 4 కిలోలు గల ఒక ప్యాకెట్ ను నితిన్ రాయికల్ వచ్చి 22 న ఉదయం తీసుకొని రేగుంట కు వెళ్ళినట్లు తెలిపారు. శనివారం ఉదయం గణేష్ ,సతీష్ లు వారి వద్ద ఉన్న రెండు ప్యాకెట్ల గంజాయిని రాయికల్ నుండి ఇటిక్యాల శివారులో గల ఒక మామిడి తోటలో చిన్న చిన్న ప్యాకెట్లుగా చేయడానికి తీసుకు వెళ్తుండగా, సమాచారం మేరకు రాయికల్ శివారులో గల ప్రభుత్వ కళాశాల వద్ద వాహనాలు తనీఖీ చేస్తున్న రాయికల్ ఎస్ ఐ అజయ్ తన సిబ్బంది తో కలిసి నిందుతులు గణేష్ , సతీష్ లను పట్టుకున్నట్లు ఎస్పీ తెలిపారు. వారి వద్ద నుండి 6 కిలోల గంజాయి, 3 సెల్ ఫోన్లు, డ్యూక్ కిమ్ బైక్ ను జప్తు చేసి గంజాయి అక్రమ రవాణా చేస్తున్న గణేష్ సతీష్ ల పై, అమాయక యువకులకు విక్రయిస్తున్న అజయ్, సాగర్, మరికొంత మంది వ్యక్తులపై రాయికల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నితిన్ తన ఇంటి వద్ద ఉన్న 4 కిలోల గంజాయిని తీసుకొని, ఏదైనా అడవిలో చిన్న చిన్న ప్యాకెట్లు చేయడానికి రేగుంట నుండి మల్లాపూర్ వైపు వెళ్తుండగా మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ తన సిబ్బంది తో కలిసి రేగుంట గొర్రెపల్లి మధ్య గల అడవి దారిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా నితిన్ ని పట్టుకొని అతని వద్ద నుండి 4 కిలోల గంజాయిని, ఒక సెల్ ఫోన్, ఒక బైక్ ను జప్తు చేసినట్లు పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నితిన్ పై మల్లాపూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

గంజాయి అక్రమ రవాణా చేస్తూ విక్రయిస్తున్న నిందితులను చాకచక్యంగా పట్టుకున్న రూరల్, మెట్ పల్లి సిఐలను, రాయికల్, మల్లాపూర్ ఎస్సై లను, కానిస్టేబుల్స్ సంతోష్, ప్రశాంత్, సుమన్, కిరణ్, పీ సంతోష్ , సురేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# వ్యాక్సిన్‌తో క్షయ వ్యాధి నిర్మూలన సాధ్యమేనా

## ప్రపంచ క్షయ దినోత్సవం (మార్చి 24) సందర్భంగా..



### టీబీని పేదల వ్యాధి అని ఎందుకంటారు

టీబీని తరచూ పేదవాళ్ల వ్యాధి అని అంటుంటారు. పేదలు నివసించే ప్రదేశం, సరైన పోషకాహారం లేకపోవడం వంటి కారణాలతో పేదలు టీబీ బారినపడే అవకాశం ఉంది. టీబీని తొలగించాలంటే, ఆ వ్యాధిని, దాని కారకాలను మరింత లోతుగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. భారత్‌లో డబ్ల్యూహెచ్‌వో సిఫార్సు చేసిన డాట్స్-డి.వో.టీ.ఎస్ (డైరెక్ట్‌లీ అబ్జర్వ్‌డ్ ట్రీట్‌మెంట్, షార్ట్ కోర్స్) ప్రోగ్రామ్ అమలవుతోంది. ఈ ప్రోగ్రామ్ కింద టీబీ రోగులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా చికిత్స పొందవచ్చు. అయితే, కొన్నిచోట్ల ప్రభుత్వ ఆస్పతులు లేకపోవడం, లేదా సరైన చికిత్స అందకపోవడం కారణంగా వేల మంది రోగులు ప్రైవేటు ఆస్పతులను ఆశ్రయించాల్సి వస్తోంది. వాటితోపాటు ఇతర సవాళ్లు కూడా ఉన్నాయి. 2020, 2021లో కేంద్ర ప్రభుత్వం సుమారు 75 లక్షల మంది టీబీ రోగులకు నేరుగా నగదు బదిలీ పథకం కార్యక్రమం కింద 2000 కోట్ల రూపాయలు విడుదల చేసింది. అయితే, రోగికి నెలకు అయ్యే ఖర్చుకు అది ఎంతమాత్రం సరిపోయేలా లేదని నిపుణులు అంటున్నారు. అలాగే, టీబీ రోగులతో సన్నిహితంగా మెలిగే వారికి కూడా పోషకాహారం అందించడం ద్వారా టీబీ వ్యాప్తిని గణనీయంగా తగ్గించొచ్చని పోషకాహార నిపుణులు అభిప్రాయపడుతున్నారు.పోషకాహారం టీబీ రోగులకు సన్నిహితంగా ఉండేవారిలో వ్యాధి సోకే అవకాశాలను తగ్గించిందని దీనిలో అన్ని రకాల టీబీని 40 శాతం, ఇన్ఫెక్షియస్ టీబీని 50 శాతం తగ్గించినట్లు పలు అధ్యయనాల వల్ల బహిర్గతమైంది. అయితే టీబీని తగ్గించేందుకు సమర్థవంతమైన టీకా అవసరం ఎంతైనా ఉంది. అయితే టీకా తయారికి ముందు పౌష్టికాహారం, టీబీ రోగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో రెండు ప్రభావవంతమైన విషయాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రపంచానికి మూడంచెల టీబీ నిర్మూలన వ్యవస్థ అవసరం. వాటిలో మరింత స్పష్టంగా వ్యాధి నిర్ధరణ- చికిత్స, పౌష్టికాహారం, వ్యాధిని నిరోధించడంతోపాటు వ్యాప్తిని నివారించే వ్యాక్సిన్.

అత్యంత వేగంగా వ్యాప్తి చెందుతు సమాజానికి సవాల్ విసురుతున్న క్షయ మహమ్మారిని 2025 నాటికి సమూలంగా నిర్మూలించాలని భారత్ 2018లో ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన గడువు కంటే ఐదేళ్ల ముందుగానే టీబీని పారదోలాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో భాగంగానే క్షయ (టీబీ) నిర్మూలనపై 2023 మార్చిలో వారణాసిలో నిర్వహించిన ప్రపంచ స్థాయి సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారు. అయితే, ప్రపంచ ఆరగ్యో సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) విడుదల చేసిన ప్రపంచ టీబీ నివేదిక అందుకు భిన్నమైన పరిస్థితిని ప్రతిబింబిస్తోందని, భారత్‌లో ప్రతి రెండు నిమిషాలకు టీబీతో ఒకరు చనిపోతున్నట్లు పేర్కొంది. అలాగే డబ్ల్యూహెచ్‌వో నివేదిక ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే భారత్‌లోనే టీబీ రోగుల సంఖ్య ఎక్కువని, 2022లో 1.06 కోట్ల మందికి టీబీ పరీక్షలు నిర్వహించగా, వారిలో దాదాపు 27 శాతం మందికి వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయింది. వీరిలో 47 శాతం మంది మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ టీబీ కలిగి వున్నారు. అంటే, టీబీకి వాడే ముఖ్యమైన (ఐఎన్‌చ్ - రిఫాంసిన్) రెండు ఔషధాలకు ప్రతిస్పందించని వ్యాధి శరరీంలో వృద్ధి

### క్షయ వ్యాధి ఎలా సంక్రమిస్తుంది

క్షయ వ్యాధి సోకిన వ్యక్తి దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు వచ్చే తుంపరల (డ్రాప్‌లెట్స్) ను పీల్చడం ద్వారా బ్యాక్టీరియా సంక్రమించి ఆరోగ్యవంతులు వ్యాధిగ్రస్తులుగా మారతారు. మైకో బాక్టీరియం ట్యూబర్ క్యూలోసిస్ బాక్టీరియా ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. శరీరంలోని ఇతర అవయవాలపై కూడా ప్రభావం చూపుతుంది. వ్యాధి సోకిన వ్యక్తితో ఎక్కువ కాలం సన్నిహితంగా గడపడం వల్ల ఇది సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఒకవేళ వ్యాధి సోకిన తర్వాత చికిత్స తీసుకోని యడల ప్రాణాంతకంగా మారుతుంది. సరైన మందులతో పూర్తికాలం చికిత్స చేస్తే నయమవుతుంది. ఈ వ్యాధి లక్షణాలను గమనిస్తే రెండు వారాలకు పైగా దగ్గు రావడం, ఉన్నట్టుండి బరువు తగ్గిపోవడం, జ్వరం, రాత్రిళ్లు చెమటలు పోయడం వంటివి ప్రధానమైనవి.బీసీజీ వ్యాక్సిన్ చిన్నారులు, 35 ఏళ్లలోపు వారిపై ప్రభావవంతంగా పనిచేస్తుంది. వారు టీబీ బారిన పడే తగ్గిస్తుంది

అయినట్లు నిర్ధారించబడింది. అయితే వ్యాధిని గుర్తించి, చికిత్స అందించడమే ఉత్తమ పరిష్కారంగా నిపుణులు చెబుతున్నప్పటికీ, టీబీని సమర్థంగా ఎదుర్కొనేందుకు భారత్ టీకాలపై కూడా పెట్టుబడులు పెడుతుంది. 2019 నుంచి ఏడు పరిశోధనా సంస్థల్లో రెండు వ్యాక్సిన్లపై శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు.అయితే, టీబీకి టీకాలు తయారు చేయడం అంత సులభమేమీ కాదు."వ్యాక్సిన్ ఎలా పనిచేయాలని అనుకుంటున్నామో కచ్చితంగా మనకు తెలియదు. టీబీ బ్యాక్టీరియాను మనిషి శరీరం ఎలా ఎదుర్కొంటుంది, లేదా ఎందుకు ఎదుర్కోలేకపోతోంది అనే విషయాలపై మనకు పూర్తి అవగాహన వచ్చే వరకు, పూర్తి స్థాయిలో నిర్మూలించే టీకా తయారీ కష్టం" అని పలువురు నిపుణులు అభిప్రాయాపడుతున్నారు.

అంటే ఇప్పటి వరక, టీబీ వ్యాక్సిన్ యాంటీబాడీలను ప్రేరేపిస్తుందా, లేదా యాంటీజెన్ స్పెసిఫిక్ టీ-సెల్స్ (బ్యాక్టీరియాపై నిర్దిష్టమైన పోరాట కణాలు), లేదా సహజ రోగ నిరోధక శక్తిని పెంచుతుందా అనే విషయాలపై స్పష్టత లేదు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న టీబీ పరీక్షలు ప్రస్తుతమున్న వ్యాధికి గతంలో ఉన్న వ్యాధి మధ్య తేడాను గుర్తించలేవు కాబట్టి టీకా తయారీ అవకాశాలను దెబ్బ తీస్తుందని శాస్రవేత్తలు అబిప్రాయపడుచున్నారు.

టీబీకి ప్రస్తుతం చేస్తున్న పరీక్ష కేవలం ఒక వ్యక్తికి బ్యాక్టీరియా సోకిందో లేదో మాత్రమే చెప్పగలదు. ఇప్పటికీ ఇన్ఫెక్షన్ ఉందా, లేదా గతంలో సోకి ఇప్పుడు నయమైందా, అనే స్పష్టత ఇవ్వలేదు. పరీక్షల్లో ఈ తేడాను గుర్తించలేనప్పుడు, ఎవరికి ఇన్ఫెక్షన్ ఉందో, ఎవరికి తగ్గిపోయిందో తెలుసుకోవడం కష్టం. 1968, 1987 మధ్య తమిళనాడులో సుమారు 2,80,000 మంది వ్యక్తులపై దాదాపు 17 ఏళ్లపాటు కొనసాగిన ప్రయోగాలు నిరుత్సాహకరమైన ఫలితాలిచ్చినట్లు నిపుణులు చెబుతున్నారు. భాగా వృద్ధి చెందిన బాసిల్లరీ పల్మనరీ టీబీ నుంచి బీసీజీ ఎలాంటి రక్షణ అందించలేదు అని గత ప్రయోగాలపై 1999లో విడుదల చేసిన నివేదిక తెలియజేస్తోంది.

క్షయ ఒక క్లిష్టమైన వ్యాధి, దానికి సామాజిక, ఆర్థిక, జీవన శైలి ఆధారిత కారణాలు ఉంటాయని, అందువల్ల ఒక్క ఔషధంతో టీబీని పూర్తిగా నయం చేయడం దాదాపు సాధ్యం కాదని నిపుణులు విశ్లేషిస్తున్నారు..



### క్వాలిటీ స్థానంలో క్వాంటిటీ పెరుగుచున్న కొత్త కేసులు

ఇక రాష్ట్రంలో ప్రణాళికా బద్ధంగా క్షయ నిర్మూలనకు కృషిచేస్తున్నను క్షయ వ్యాధి వ్యాప్తి తీవ్రత ఆందోళన కల్గిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 70 నుండి 80 వేల కేసులు నమోదవుతుండగా మూడు నుండి నాల్గు శాతం వరకు మరణాలు సంభవిస్తున్నాయని గణాంకాల వల్ల తెలుస్తుంది. వచ్చే 2025 వరకు క్షయను సమూలంగా నిర్మూలించే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో ఉచిత వ్యాధి నిర్ధారణ, ఎక్స్ రే శిభిరాలను నిర్వహిస్తున్నను ఇప్పటికి ప్రజలలో వ్యాధిపట్ల సరైన అవగాహణ లేకపోవడం గమనార్హం.

అలాగే క్షయ అనుమానితులను గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలను జరిపి, వ్యాధి నిర్ధార జరిగినచో వెంటనే చికిత్సను ప్రారంభిస్తే కొంత వరకు క్షయ ను నియంత్రించ వచ్చును. కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని నిభందనలను సరళీకృతం చేయడంతో క్వాలిటి స్థానంలో క్వాంటిటీ వచ్చి చేరడంతో క్షయ అనుమానితులను గుర్తించడం కష్టంగా మారింది. దీంతో సిబ్బంది కూడా తమ టార్గెట్ పూర్తి చేసుకొనే లక్ష్యాంతో పనిచేయడం వల్ల పూర్తిస్థాయిలో క్షయ అనుమానితులను గుర్తంచలేక పోవడంతో సమాజంలో క్షయ వ్యాప్తి యధేచ్ఛగా కొనసాగే అవకాశాలు లేకపోలేదు.

అసలు క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఎవరికి చేయాలి. ఎందుకు చేయాలనే అవగాహణ సిబ్బందిలో ఉండాలి. కాని క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలకు, ఆశాలకు టార్గెట్లు విధించి కఫం శాంపిల్స్ సేకరించాలనే నిబంధనల వల్ల గుట్టలు గుట్టలుగా శాంపిల్స్ వస్తున్నను మన లక్ష్యాన్ని చేరుకోలేక పోతున్నాము. దీంతో సిబ్బంది ఎంత వేగంగా పని చేస్తున్నను క్షయ మరింత వేగంగా వ్యాప్తి చెందుతు మనకు సవాల్ విసిరే స్థాయికి చేరింది. క్షయ వ్యాధి నిర్మూలనలో మరింత ప్రణాళిక బద్ధంగా పని చేసి క్షయ రహిత రాష్ట్రంగా తెలంగాణను చూసే రోజు కోసం ఎదురుచూస్తు

# మైనర్ల అత్యాచారం కేసులో సంచలన తీర్పు

**మైనర్ బాలికల అత్యాచారం కేసులో**

**20 సంవత్సరాల శిక్ష**

**ప్రతి కేసులో రూ. 5000 జరిమానా**

**ముగ్గురు బాధిత బాలికలకు ఒక్కొక్కరికి**

**3 లక్షల రూపాయలు పరిహారం**



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** మైనర్ బాలికలపై అత్యాచారం కేసులు మూడిటిలో నిందితునికి ప్రతి కేసులో 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష విధిస్తూ జిల్లా కోర్టు న్యాయమూర్తి నీలిమ సంచలన తీర్పు వెలువరించినట్లు సి ఎమ్ ఎస్ ఎస్ ఐ రాజు నాయక్ తెలిపారు. గొల్లపల్లి మండలం దట్నూరు గ్రామానికి చెందిన కొడిమ్యాల హరికృష్ణ అలియాస్ హరీష్ గ్రామంలో కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తునట్లు తెలిపారు. నిత్యవసర సరుకులు కొరకు దుకాణానికి ఒంటరిగా వచ్చే బాలికలను టార్గెట్ గా చేస్తూ బాలికలకు తన సెల్ ఫోన్ ఇచ్చి గేమ్స్ ఆడుకోమని చెప్పి మెల్లగా దగ్గరికి వచ్చి సెల్ఫోన్లో బూతు వీడియోలు బొమ్మలను బాలికలకు చూపెడుతూ వారిపై లైంగిక దాడి చేసేవాడని ఆయన తెలిపారు. బాలికలను బెదిరించి బైక్ పై ఎక్కించుకొని బహిరంగ ప్రదేశాలకు తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడేవాడని, దీని గురించి ఇంట్లో చెబితే పోలీసులు వస్తారని, పరువు పోతుందని బాలికలను భయభ్రాంతులకు గురిచేసి ఎవరికి చెప్పకుండ చేసేవాడని తెలిపారు. ఇలా గ్రామంలోని ముగ్గురు బాలికలపై హరికృష్ణ లైంగిక దాడికి పాల్పడ్డాడని గ్రామానికి చెందిన ఒక వ్యక్తి హరికృష్ణ చేస్తున్న వికృతి చేష్టలను గమనించి బాలికల తల్లిదండ్రులకు సమాచారం అందించగా, ముగ్గురు బాలికల తల్లులు 2022 ఏప్రిల్ 7వ తేదీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద గొల్లపల్లి పీఎస్ అప్పటి ఎస్సై శ్రీధర్ రెడ్డి కేసు నమోదు చేయగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ జగిత్యాల డీఎస్పీ ప్రకాష్ కేసును విచారించడం జరిగిందని తెలిపారు. శనివారం పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన జిల్లా కోర్టు న్యాయమూర్తి నీలిమ నిందితునిపై నేరం రుజువు కాగా నిందితుడికి ఒక్కొక్క కేసుకు 20 సంవత్సరాల చొప్పున కారగార శిక్ష రూ. 5000 జరిమాన, బాధిత బాలికలకు ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని జిల్లా న్యాయమూర్తి తీర్పునిచ్చారని వెల్లడించారు. ఈ కేసులో పీపీ గా సి బాల త్రిపుర సుందరి,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా డీఎస్పీ ప్రకాష్ ,ఇన్స్పెక్టర్ కోటేశ్వర్, ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి, గొల్లపల్లి ఎస్సై సతీష్ , సి ఎమ్ ఎస్ ఎస్.ఐ రాజు నాయక్, కోర్ట్ కానిస్టేబుల్స్ డి. ఎల్లయ్య శ్రీధర్, సి ఎమ్ ఎస్ కానిస్టేబుల్స్ కిరణ్, రాజు లు నిందితులకి శిక్ష పడడంలో కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగిందని తెలిపారు. కాగా పై కేసులో నిందితునికి శిక్ష పడటం పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ అభినందించినట్లు రాజు నాయక్ వెల్లడించారు.

# 16 ఏళ్ల బాలికపై అత్యాచారం

## - పోక్సో కేసు నమోదు



**హనుమకొండ (ప్రశ్న న్యూస్)** ప్రజల మానప్రాణాలకు రక్షణగా ఉండాల్సిన ఓ సీఐ ఊహించనలవికాని దారుణానికి పాల్పడ్డాడు. విచక్షణ మరిచి ఓ 16 ఏళ్ల బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు. నిందితుడిపై హనుమకొండ జిల్లా కేయూ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం అత్యాచారం, పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, భూపాలపల్లి సీఐగా ఉన్న బండారి సంపత్ 2022లో కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా పనిచేశాడు. ఆ సమయంలో హనుమకొండలోని ఓ కాలనీకి చెందిన మహిళతో సన్నిహితంగా మెలిగాడు. ఖమ్మం జిల్లాకు సీఐగా బదిలీ అయ్యాక కూడా వారి సాన్నిహిత్యం కొనసాగింది. ఇటీవల జైశంకర్ భూపాలపల్లికి వీఆర్ సీఐగా బదిలీపై వచ్చిన అతడు మహిళ కూతురిపై కన్నేశాడు. అదను చూసి అత్యాచారానికి ఒడిగట్టాడు. తల్లికి బాలిక విషయం చెప్పడంతో ఆమె కేయూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

# క్షయ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

## - జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్



**జగిత్యాల** క్షయ నివారణ ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని జగిత్యాల జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలోని మోతే వాడ అర్బన్ హెల్త్ సెంటర్లో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.. జిల్లాలో ప్రతిఏటా 1900 కేసులు నమోదు అవుతున్నాయని ఈ ఏడాది మార్చి వరకు 426 కేసులు గుర్తించామని అన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి లేకపోవడం, జ్వరం, బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే తెమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ బాధితులకు ఉచితంగా మందులు అందజేయడం తోపాటు ప్రతినెల రూ.500 పోషణ భత్యం అందిస్తున్నామని అన్నారు. దాతల సాయంతో నిక్షయ పోషణ కిట్లను నిరుపేదలకు అందిస్తున్నామన్నారు.ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. మధుమేహ , రక్తపోటు, హెచ్ఐవి, డయాలసిస్ బాధితులకు క్షయ (టీబీ) వచ్చే అవకాశాలు ఎక్కువ ఉన్నందున లక్షణాలు ఉంటే త్వరగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంలో క్షయ వ్యాధి నివారణకు సిబినాట్, ఎక్స్ రే, ఇతర పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, క్షయ వ్యాధిని త్వరితగతిన గుర్తించి సరైన చికిత్స పొందితే తక్కువ సమయంలోనే పూర్తిగా కోలుకునే అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలిపారు.మొండి టీబి బాధితులకు ఏడాది నుంచి రెండేళ్ల వరకు అధునాతన మందులతో చికిత్స అందిస్తున్నామని అన్నారు. అనంతరం ఆయన క్షయ నివారణకు కృషిచేసిన సిబ్బందిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు గీతిక, శ్రావణి, స్వాతి, డీపీపీఎం కట్ట హరీశ్, సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులున్నారు.

# సూపర్ సిక్స్‌తో ప్రజా సంక్షేమం

# చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

- **తేదేపా సీనియర్ నాయకులు.ఓజిలి వెంకటయ్య**
- **సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టో. రాష్ట్ర ప్రజలకు రక్షణ కవచం**
- **సూళ్లూరుపేట తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ తేదేపా యువ నాయకులు కాటూరు కోటేశ్వరరావు**
- **సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టో .రాష్ట్ర ప్రజలకు రక్షణ కవచం**
- **ఒకటవ వార్డ్ మెంబర్ ఓజిలి పద్మమ్మ ఓజిలి లో విస్తృత ప్రచారం**



**ఓజిలి (ప్రశ్న న్యూస్)** అరాచక వైసీపీకి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చరమగీతం పాడాలని సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు చేకూరుతుందని తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ తో సూపర్ సిక్స్ పథకాల మినీ మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలకు రక్షణ కవచమని తెదేపా సీనియర్ నాయకులు ఓజిలి వెంకటయ్య, సూళ్లూరుపేట తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ తేదేపా యువ నాయకులు కాటూరు కోటేశ్వరరావు. అన్నారు. శుక్రవారం ఓజిలి మండల కేంద్రంలోని అరుంధతీ వాడ కాలనీలో తెదేపా సీనియర్ నాయకులు యూనిట్ 2 ఇంచార్జ్ కంకణాల సత్య వరప్రసాద నాయుడు ఆధ్వర్యంలో ఒకటవ వార్డ్ మెంబర్ ఓజిలి పద్మమ్మ, తేదేపా నాయకులు, కార్యకర్తలు మహిళలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు కి గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు అందజేశారు. శంఖారావం, బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలతో పాటు మినీ మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కలిగించారు.

**-ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ తో సూపర్ సిక్స్ పథకాల మినీ మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలకు రక్షణ కవచమనిఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి అటకెక్కిందన్నారు. ప్రతీ ఇంటికెళ్లి... తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు ఆయన తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓట్లు వేసి... ఎమ్మెల్యేగా నెలవల విజయశ్రీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అటు రాష్ట్రాన్ని, ఇటు సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని, మరోపక్క ఓజిలి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని అటు చంద్రబాబునాయుడు కి ఇటు ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీకి అండగా నిలవాలని వారు ప్రజల్ని కోరారు. వైసీపీ ప్రభుత్వానికి పరిపాలన విధానం చేతకాక రాష్ట్రాన్ని, భావితరాల భవిష్యత్‌ను సర్వనాశనం చేసేందని మండిపడ్డారు. ప్రజాపరిపాలన అంటే భవిష్యత్‌తరాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్లాలని చెప్పారు. అలా జరగాలంటే రాష్ట్రంలో పరిశ్రమలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సంక్షేమం ముసుగులో ఆ పార్టీ నాయకులు దొరికినంత దోచుకున్నారన్నారు. మరో ఛాన్స్ అంటూ మళ్ళీ ప్రజల ముందుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారని వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని పిలుపునిచ్చారు.ఒక్క ఛాన్స్ అని ముఖ్యమంత్రి అందరి భవితను అంధకారలోకి నెట్టేశారని, రాజధాని లేని రాష్ట్రంగా చేశారని, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, అమరావతి రాజధానిగా ఉండాలన్న చంద్రన్న



రావాలని,తెలుపుతూ చంద్రబాబు నాయుడు సూపర్ 6 పథకాలను ప్రజలకు వివరించారు.

**-సూళ్లూరుపేట అభివృద్ధి నెలవల విజయశ్రీ తోనే సాధ్యం**

సూళ్లూరుపేట నియోజకవర్గం అభివృద్ధి, సూళ్లూరుపేట తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ తోనే సాధ్యం అని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. సీఎం జగన్‌రెడ్డి నియం తృత్వాన్ని భరించలేక వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడు తున్నారని, త్వరలోనే వైసీపీ ఖాళీ కావడం ఖాయమని తెలి పారు. అప్పులకుప్పగా మార్చిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్రప్రజలకు అర్థమైందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ప్రతిఒక్కరిని మోసం చేసిందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో నారా చంద్రబాబు నాయుడు ని సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సూళ్లూరుపేట నియో జకవర్గ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ నెలవల విజయశ్రీ కు ప్రతి ఒక్కరు అండగా నిలవా లని ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డ్ మెంబర్ ఓజిలి పద్మమ్మ,తేదేపా సీనియర్ నాయకులు.ఓజిలి వెంకటయ్య, సూళ్లూరుపేట తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ తేదేపా యువ నాయకులు కాటూరు కోటేశ్వరరావు. విజయ్ కుమార్, తేదేపా నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యూపీ”గప్ చుప్ దొంగ అరెస్టు.

## ఆమె ధైర్యాన్ని అభినందించిన డిసిపి,ఈటెల.





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) దేశంలో ఉన్న మహా నగరాల్లో ఒకటైన హైదరాబాద్ మహా నగరం.నిత్యం వివిధ రకాల నేరాలు మెట్రో పాలిటిక్ నగరాల్లో సహజం.కానీ వాటి అన్నింటికీ భిన్నంగా మొన్న మధ్యాహ్నం బేగంపేటలోని పైగా కాలనీలో ఫ్లాట్ నెంబర్ “5”లో చోరికి పాల్పడిన దొంగలను చితకబాదిన తల్లీకూతురు.సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.అసలు విషయం ఏమిటంటే బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మొన్న పైగా కాలనీలో దోపిడికి విఫలయత్నం చేసిన ఘటన స్థలిని ఉత్తర మండల డిసిపి రోహిణి ప్రియదర్శిని పరిశీలించారు. ఘటన జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్న అనంతరం వారి ధైర్యసాహసాలను మెచ్చుకున్నారు.ఇంట్లోకి చొరబడ్డ దొంగలను పట్టుకోవడానికి ప్రయత్నించిన తల్లీ కూతుళ్ళను డి సి పి రోహిణి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిన్న మధ్యాహ్నం పైగా కాలనీలో అమిత మెహత్ ఇంట్లో దోపిడికి ప్రయత్నం జరిగిందన్నారు. నిందితులు చంపేందుకు తుపాకీతో ఇంట్లోకి ప్రవేశించార న్నారు.2022 లో దీపావళి సమయంలో వీరి ఇంట్లో పని చేయడానికి వచ్చారని నాలుగు రోజుల పాటు పని చేసినట్లు తెలిపారు.దోపిడి చేయడానికి ఇద్దరు నిందితులు పథకం ప్రకారం వచ్చారని పేర్కొన్నారు.రెండు రోజుల ముందు రెక్కీ నిర్వహించినట్లు తెలిపారు.కొరియర్ బాయ్ లని చెబుతు ఇంటి వద్దకు వచ్చారని,తుపాకీ తో బెదిరించగా నిందితులను పట్టుకోవడానికి తల్లీ కూతుళ్లు ధైర్యసాహసాలు చూపించారన్నారు.నా పదకొండేళ్ల సర్వీస్ లో ఇంత ధైర్యసాహసాలు చూపించిన మహిళలను చూడలేదని డిసిపి రోహిణి ప్రియదర్శిని తెలిపారు.ఒక నిందితుడిని ఇక్కడే పట్టుకోగామరో నిందితుడిని కాజీపేటలో జీఆర్పీ పోలీసులుపట్టుకున్నారనితెలిపారు.నిందితులు వాడిన తుపాకీ ఎక్కడి నుండి తెచ్చారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. అదుపులో ఉన్న నిందితులు పేర్లు ప్రేమ్ చంద్,సుశీల్ కుమార్ లు , వారి నేర చరిత్రను పరిశీలిస్తున్నట్లు నార్త్ జోన్ డీసీపీ రోహిణి తెలిపారు.మహిళలు కూడా ఆత్మ రక్షణ నేర్చుకోవాలని అన్నారు.. బాధిత మహిళ అమిత మెహ్నాత్ వివరణ: బేగంపేటలోని పైగా కాలనీలో నివాసం ఉంటున్న జైన్ సామాజికానికి చెందిన కుటుంబం కొన్నేళ్లుగా ఉంటున్నారు.ఈ నేపథ్యంలో గత సంవత్సరం ఇంటి శుభ్రత కోసం “దీప్ దీవాళి”కోసం ఇద్దరు వ్యక్తులు రావడం ఇంటి పని చేయడమే కాకుండా ఇంట్లో ఉన్న పరిసరాలను గమనిస్తూ, సంవత్సరం తర్వాత రెక్కీ నిర్వహించి మొన్న మధ్యాహ్నం “కొరియర్ బాయ్ రూపంలో ఇద్దరు అగంతకులు రావడం, ఇంట్లో ప్రవేశించడం ఇంటిపని మనిషి గమనించడంతో గొంతు పై కూరగాయలు తరిగే కత్తితో బెదిరించిన దొంగ,మరో దొంగతోసాహసోపేతంగా తల్లీకూతురు గొడవపడిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి.మరో దొంగ పారిపోతూ తనతో తెంచుకున్న తపంచాతో బెదిరిస్తూ పారిపోయే సమయంలో అమిత్ మెహ్నాతాకూతురు కలిసి దొంగను పట్టుకోవడమే కాకుండా అతని వద్ద ఉన్న పిస్తోలు ని స్వాధీనం చేసుకున్నారు. 22.03.2024హైదరాబాద్.ఈటెల సాహసమహిళను సన్మానం: బేగంపేటలోని తుపాకీతో వచ్చిన వారితో పోరాడిన పైగా కాలనీ మహిళలను సన్మానించిన మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ , మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ.నారీ శక్తికి వందనం అంటూ కొనియాడారు.మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం, కంటోన్మెంట్ అసెంబ్లీ పరిధిలోని పైగా కాలనీలో. నిన్న మిట్ట మధ్యాహ్నం యూపీకి చెందిన ఇద్దరు యువకులు ఇంట్లో యజమాని లేరు అని తెలుసుకొని..తపంచా, చాకుతో బెదిరించి దోపిడీ చేయాలని ప్రయత్నం చేస్తే,తల్లి అమిత, కూతురు భవి దొంగలని నిలువరించి పోలీసులకు అప్పగించారు. ఈ నారీ శక్తికి వందనం.వీరి సాహసం, ధైర్యానికి సాహసాలకు మొక్కాలని ఈటెల రాజేందర్ కొనియాడారు.అలాగే తల్లీకూతురు ని సన్మానించారు.హైదరాబాద్ పోలీస్ కూడా వేగంగా స్పందించి పారిపోతున్న వారిని పట్టుకోవడం గమనార్హం. అలాగే వారికి కూడా వారికి అభినందనలు.తెలంగాణ పోలీస్ అనేక విషయాల్లో నైపుణ్యం సంతరించుకున్న వారు. హైదరాబాద్ కస్మో పాలిటన్ సిటీ. అనేక రాష్ట్రాల వారు ఇక్కడ జీవిస్తున్నారు. పటిష్ట భద్రత ఉన్నా ఇలాంటివి జరగడం బాధాకరం.ప్రశాంతమైన ఈ కాలనీ చౌరస్తా లో వైన్ షాప్ ఓపెన్ చేశారు. అక్కడే ఓపెన్ బార్ లా పెట్టి తాగుతూ ఉండడం వల్ల మహిళలు నడవలేని పరిస్థితి ఉంది. వైన్ షాప్ దగ్గరే తాగే పద్దతి బంద్ పెట్టాలని డిమాండ్ చేశారు. దీనిమీద కంప్లయింట్ చేస్తాం. అలాగే కొంతమంది యువకులు ఇక్కడ ఆకతాయి పనులు చేస్తున్నారని కంప్లయింట్ చేస్తున్నారు దానిని కూడా అరికట్టాలని కోరుతున్నాను. మా పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో వస్తుంది కాబట్టి భాధ్యత గల వ్యక్తిగా వీరికి భరోసా ఇవ్వడం నా బాధ్యత.యూపీ”గప్ చుప్ దొంగ అరెస్టు. ఆమె ధైర్యాన్ని అభినందించిన డిసిపి,ఈటెల. కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) దేశంలో ఉన్న మహా నగరాల్లో ఒకటైన హైదరాబాద్ మహా నగరం.నిత్యం వివిధ రకాల నేరాలు మెట్రో పాలిటిక్ నగరాల్లో సహజం.కానీ వాటి అన్నింటికీ భిన్నంగా మొన్న మధ్యాహ్నం బేగంపేటలోని పైగా కాలనీలో ఫ్లాట్ నెంబర్ “5”లో చోరికి పాల్పడిన దొంగలను చితకబాదిన తల్లీకూతురు.సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.అసలు విషయం ఏమిటంటే బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మొన్న పైగా కాలనీలో దోపిడికి విఫలయత్నం చేసిన ఘటన స్థలిని ఉత్తర మండల డిసిపి రోహిణి ప్రియదర్శిని పరిశీలించారు. ఘటన జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్న అనంతరం వారి ధైర్యసాహసాలను మెచ్చుకున్నారు.ఇంట్లోకి చొరబడ్డ దొంగలను పట్టుకోవడానికి ప్రయత్నించిన తల్లీ కూతుళ్ళను డి సి పి రోహిణి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిన్న మధ్యాహ్నం పైగా కాలనీలో అమిత మెహత్ ఇంట్లో దోపిడికి ప్రయత్నం జరిగిందన్నారు. నిందితులు చంపేందుకు తుపాకీతో ఇంట్లోకి ప్రవేశించార న్నారు.2022 లో దీపావళి సమయంలో వీరి ఇంట్లో పని చేయడానికి వచ్చారని నాలుగు రోజుల పాటు పని చేసినట్లు తెలిపారు.దోపిడి చేయడానికి ఇద్దరు నిందితులు పథకం ప్రకారం వచ్చారని పేర్కొన్నారు.రెండు రోజుల ముందు రెక్కీ నిర్వహించినట్లు తెలిపారు.కొరియర్ బాయ్ లని చెబుతు ఇంటి వద్దకు వచ్చారని,తుపాకీ తో బెదిరించగా నిందితులను పట్టుకోవడానికి తల్లీ కూతుళ్లు ధైర్యసాహసాలు చూపించారన్నారు.నా పదకొండేళ్ల సర్వీస్ లో ఇంత ధైర్యసాహసాలు చూపించిన మహిళలను చూడలేదని డిసిపి రోహిణి ప్రియదర్శిని తెలిపారు.ఒక నిందితుడిని ఇక్కడే పట్టుకోగామరో నిందితుడిని కాజీపేటలో జీఆర్పీ పోలీసులుపట్టుకున్నారనితెలిపారు.నిందితులు వాడిన తుపాకీ ఎక్కడి నుండి తెచ్చారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. అదుపులో ఉన్న నిందితులు పేర్లు ప్రేమ్ చంద్,సుశీల్ కుమార్ లు , వారి నేర చరిత్రను పరిశీలిస్తున్నట్లు నార్త్ జోన్ డీసీపీ రోహిణి తెలిపారు. మహిళలు కూడా ఆత్మ రక్షణ నేర్చుకోవాలని అన్నారు.. బాధిత మహిళ అమిత మెహ్నాత్ వివరణ: బేగంపేటలోని పైగా కాలనీలో నివాసం ఉంటున్న జైన్ సామాజికానికి చెందిన కుటుంబం కొన్నేళ్లుగా ఉంటున్నారు.ఈ నేపథ్యంలో గత సంవత్సరం ఇంటి శుభ్రత కోసం “దీప్ దీవాళి”కోసం ఇద్దరు వ్యక్తులు రావడం ఇంటి పని చేయడమే కాకుండా ఇంట్లో ఉన్న పరిసరాలను గమనిస్తూ, సంవత్సరం తర్వాత రెక్కీ నిర్వహించి మొన్న మధ్యాహ్నం “కొరియర్ బాయ్ రూపంలో ఇద్దరు అగంతకులు రావడం, ఇంట్లో ప్రవేశించడం ఇంటిపని మనిషి గమనించడంతో గొంతు పై కూరగాయలు తరిగే కత్తితో బెదిరించిన దొంగ,మరో దొంగతోసాహసోపేతంగా తల్లీకూతురు గొడవపడిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి.మరో దొంగ పారిపోతూ తనతో తెంచుకున్న తపంచాతో బెదిరిస్తూ పారిపోయే సమయంలో అమిత్ మెహ్నాతాకూతురు కలిసి దొంగను పట్టుకోవడమే కాకుండా అతని వద్ద ఉన్న పిస్తోలు ని స్వాధీనం చేసుకున్నారు. 22.03.2024హైదరాబాద్.ఈటెల సాహసమహిళను సన్మానం: బేగంపేటలోని తుపాకీతో వచ్చిన వారితో పోరాడిన పైగా కాలనీ మహిళలను సన్మానించిన మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ , మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ.నారీ శక్తికి వందనం అంటూ కొనియాడారు.మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం, కంటోన్మెంట్ అసెంబ్లీ పరిధిలోని పైగా కాలనీలో. నిన్న మిట్ట మధ్యాహ్నం యూపీకి చెందిన ఇద్దరు యువకులు ఇంట్లో యజమాని లేరు అని తెలుసుకొని..తపంచా, చాకుతో బెదిరించి దోపిడీ చేయాలని ప్రయత్నం చేస్తే,తల్లి అమిత, కూతురు భవి దొంగలని నిలువరించి పోలీసులకు అప్పగించారు. ఈ నారీ శక్తికి వందనం.వీరి సాహసం, ధైర్యానికి సాహసాలకు మొక్కాలని ఈటెల రాజేందర్ కొనియాడారు.అలాగే తల్లీకూతురు ని సన్మానించారు.హైదరాబాద్ పోలీస్ కూడా వేగంగా స్పందించి పారిపోతున్న వారిని పట్టుకోవడం గమనార్హం. అలాగే వారికి కూడా వారికి అభినందనలు.తెలంగాణ పోలీస్ అనేక విషయాల్లో నైపుణ్యం సంతరించుకున్న వారు. హైదరాబాద్ కస్మో పాలిటన్ సిటీ. అనేక రాష్ట్రాల వారు ఇక్కడ జీవిస్తున్నారు.

పటిష్ట భద్రత ఉన్నా ఇలాంటివి జరగడం బాధాకరం.ప్రశాంతమైన ఈ కాలనీ చౌరస్తా లో వైన్ షాప్ ఓపెన్ చేశారు. అక్కడే ఓపెన్ బార్ లా పెట్టి తాగుతూ ఉండడం వల్ల మహిళలు నడవలేని పరిస్థితి ఉంది. వైన్ షాప్ దగ్గరే తాగే పద్దతి బంద్ పెట్టాలని డిమాండ్ చేశారు. దీనిమీద కంప్లయింట్ చేస్తాం. అలాగే కొంతమంది యువకులు ఇక్కడ ఆకతాయి పనులు చేస్తున్నారని కంప్లయింట్ చేస్తున్నారు దానిని కూడా అరికట్టాలని కోరుతున్నాను. మా పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో వస్తుంది కాబట్టి భాధ్యత గల వ్యక్తిగా వీరికి భరోసా ఇవ్వడం నా బాధ్యత.

# కాంగ్రెస్ హయాంలో మహిళలకు సముచిత స్థానం

- కాంగ్రెస్‌తోనే పేద, మధ్య తరగతి కుటుంబాల అభివృద్ధి - 100 రోజుల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు - పట్నం సునీతరెడ్డిని మల్కాజ్‌గిరి ఎంపీగా అధిక మెజార్టీతో గెలిపించుకుంటాం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేఎం ప్రతాప్, యువనేత కేపీ విశాల్ గౌడ్

కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ హయాంలోనే మహిళలకు సముచిత స్థానం లభిస్తుందని, రాష్ట్రంలోని పేద, మద్యతరగతి ప్రజల అభ్యున్నతి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని రంగారెడ్డి మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేఎం ప్రతాప్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కేపీ విశాల్‌గౌడ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నాయకులతో, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కేఎం ప్రతాప్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన శు భాకాంక్షలను తెలియజేశారు. ముఖ్యంగా 127 రంగారెడ్డి నగర్ డివిజన్‌లో మహిళలందరూ కూడా మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందుతున్నాయా లేదా తెలుసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు కూడా సరిగ్గా పనిచేస్తున్నారా లేదా చూడాలన్నారు. ఎందుకంటే కొందరు బిఆర్ఎస్ నాయకులు అధికారులకు తొత్తులుగా మారి సంక్షేమ పథకాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా, ఒకవేళ అర్హులైన వారికి అందకపోతే వాటిని పథకాల ఫలాలు అందించే ప్రయత్నం చేయాలని కార్యకర్తలకు కేఎం ప్రతాప్ సూచించారు. మల్కాజ్‌గిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా సునీత మహేందర్ రెడ్డిని ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డికి శు భాకాంక్షలను తెలియజేశారు. మనమందరము కష్టపడి పనిచేసి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అభ్యర్థి వచ్చారా లేదా అని చూడకుండా, ప్రతి కార్యకర్త సైనికుని వలె పని చేయాలన్నారు. గతంలో బూత్‌లలో కూర్చున్న వారిని పట్టించుకోలేదని, కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారికి బూత్‌లలో మెటీరియల్ అందిందా లేదా, ఎవరెవరు కూర్చుంటున్నారో అట్టి విషయాలను సమన్వయపర్చుకోవాలన్నారు. మరి ముఖ్యంగా 127 రంగారెడ్డి నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుజాత ఆధ్వర్యంలో ఒకే ప్రాంతం కాకుండా ఇందిరాగాంధీ నగర్ మొదలుకొని సుమిత్ర నగర్, సౌభాగ్యనగర్, గుడెన్మెట్, గురుమూర్తి నగర్, ప్రతి బస్తీలో కూడా సుభిక్షమైన కార్యకర్తలను రూపొందించుకోవాలన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్‌పై వ్యతిరేకంగా దుష్ప్రచారాలను చేస్తున్నారని, పార్టీని మరింత బలోపేతం చేయాలంటే ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇప్పించే ప్రయత్నం చేయాలన్నారు. ఆసియాలోనే అత్యధిక ఓటర్లను కలిగిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానానికి పట్నం సునీత మహేందర్ రెడ్డికి టికెట్ కేటాయించి మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానాన్ని దక్కించుకుందని వారు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో సఫలీకృతులయ్యారని స్పష్టం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న పరిపాలన దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న విధి విధానాలతో ఎంతోమంది పేద మధ్య తరగతి కుటుంబాలకు చేయూతనిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై యావత్ తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలలో భాగంగా ముందుగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద పది లక్షల వైద్యారోగ్య బీమా, గృహజ్యోతి పథకంలో భాగంగా అర్హులైన నిరుపేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సాయం, మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500 కే గ్యాస్ సిలిండర్ తో పాటు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ ద్వారా గ్రూప్-1, గ్రూప్-2 లకు గ్రీన్ సిగ్నల్ తో పాటు టీచర్ల పోస్టులకు అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరించి ఉద్యోగ అవకాశాలకు బాటలు వేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో 9 ఏళ్ల పరిపాలనలో పేదలకు దక్కని ఫలాలు కేవలం 100 రోజుల్లో ఎంతోమంది ఎదురుచూస్తున్న సంక్షేమ పథకాలు ప్రభుత్వ ఉద్యోగాలు నిధులు నియామకాలపై స్పష్టత ఇచ్చి అమలు చేసిన ఘతన కాంగ్రెస్ ప్రభుత్వందే అని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెళ్లడంతో పాటు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్న సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఈడీ కేసులతోనే తిరగాల్సిన గత్యంతరం ఏర్పడిందన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానంలో బీఆర్ఎస్ తమకు పోటీ కాదని, కేవలం రెండు పార్టీలకే పోటీ ఉంటుందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చిలుకూరు బస్టాండ్ మీ సేవ కేంద్రం వద్ద
# చలివేంద్రం ఏర్పాటు

**సూర్యాపేట** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు గ్రామంలోని బస్టాండ్ సెంటర్ లో వీరబాబు మీ సేవ కేంద్రం వద్ద చలివేంద్రం ప్రారంభించిన చిలుకూరు ఎమ్మార్వో రుద్ర కుమార్. ఎమ్మార్వో మాట్లాడుతూ,వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని , వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పగటిపూట అవసరం ఉంటే తప్ప బయటకి రావద్దని సూచించారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలన్నారు. అధికంగా మంచినీటిని తాగుతూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. అదేవిధంగా చిలుకూరు మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే గిరిబాబు, మండల స్పెషల్ ఆఫీసర్ రూపేందర్ సింగ్ , కరుణ శ్రీ, సీతారామచంద్రరావు, మంజుల , సీనియర్ అసిస్టెంట్ శైలజ, జూనియర్ అసిస్టెంట్ వీరన్న, పిఎసిఎస్ చైర్మన్ అలస కాని జనార్ధన్ , కొల్లు నాగయ్య, మండవ వీరబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవుడి విగ్రహాలు దొంగిలించిన దొంగలు

**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామ సమీపంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో చోరీ జరిగింది.లక్ష్మీనర్సిహ్మ స్వామి వారి పంచలోహ విగ్రహాలు ఎత్తుకెళ్లారు గుర్తు తెలియని దుండగులు, వీటి విలువ సుమారుగా లక్ష రూపాయల మేర ఉంటుందని ఆలయ చైర్మన్ కృష్ణ తెలిపారు,గతంలో కూడా ఇక్కడ చోరీ జరిగిందని, తాళాలు పగలగొట్టి, హుండీ ఎత్తుకెళ్లారని, సమీపంలో తాళం చెవి ఉండడంతో దొంగలు సులువుగా ఎత్తుకెళ్లారని తెలుస్తుంది.ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మెన్ కృష్ణ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏసిపి కెపివి రాజు తెలిపారు.

# ఓయూలో ఇగ్నైట్ సింపోజియం

**ఉస్మానియా యూనివర్సిటీ :** ఉస్మానియా యూనివర్సిటీలోని మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇగ్నైట్ 2024 పేరుతో జాతీయ స్థాయి సింపోజియాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యత, విజ్ఞానం ఇటువంటి సింపోసియాల ద్వారా పెంపొందుతాయని కాబట్టి ఇటువంటివి ఎక్కడ జరిగిన పాల్గొనాలని సూచించారు.ఈ సింపోసియంలో భాగంగా విద్యార్థులు తయారుచేసిన వివిధ మోడల్లను, స్టాళ్లను అతిథులు ప్రారంభించి, సందర్శించారు. ఇందులో అండర్ గ్రౌండ్ మైండ్ ని ఒక మోడల్ గా చిత్రీకరించడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. అందులో కేజ్ వైండింగ్, డైరెక్టర్ రోప్ హాలేజ్, ఎండ్లెస్ రూప్ హాలేజ్, ఏరియల్ రోప్ వే, బెల్ట్ కన్వేయర్ వంటి మెన్ మరియు మినరల్ ట్రాన్స్పోర్టేషన్ పద్ధతులు అబ్బురపరిచే విధంగా ఉన్నాయి. వీటితో పాటు అండర్గ్రౌండ్ మైన్ వెంటిలేషన్ సిస్టమ్, బకెట్ వీల్ ఎక్స్కవేటర్, డీప్ సీ మైనింగ్ వంటి నూతన మోడల్లను తయారు చేశారు అన్నారు.

# 27 తేది నుండి సిఎం జగన్ బస్సు యాత్ర ప్రారంభం

**తిరుపతి** ఈ నెల 27 నుంచి ముఖ్యమంత్రి జగన్ బస్సు యాత్ర ప్రారంభిస్తారని మంత్రి రోజా వెల్లడించారు. 2014 మహా కూటమి పేరుతో గెలిచి ప్రజలను మోసం చేశారు...రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు. తిరుపతి వెంకన్న సాక్షిగా హోదా సహ చాలా హామీలు ఇచ్చారు...చివరికి ఆయనకే శరగోపం పెట్టారు. టిడిపి, జనసేన అభ్యర్థుల జాబితా అత్యంత పేలవంగా రిలీజ్ చేశారు . ఆ జాబితా చూసి మా వాళ్ళు సంబరాలు చేసుకున్నారు. ప్రధాని మోడీ సభ తర్వాత కూటమి పరాజయం ఖాయమైంది.. ఎన్నో ఎళ్ళగా జెండా మోసిన వాళ్ళకి టిడిపి సిటు ఇవ్వలేదు. గాయత్రీ మంత్రం 24 అందుకే 24 సీట్లు అని పవన్ డైలాగ్ చెప్పారు. ఇప్పుడు 21సీట్లకు ఎమి చెప్పాలో పవన్ కు సినీ దర్శకుడు త్రివిక్రమ్ స్క్రిప్ట్ రాసి ఇవ్వలేదు ఏమో. జననేన సైతం టిడిపి నేతలకే టికెట్ ఇచ్చింది.. జనసేన ప్రకటించబోతున్న 21 సీట్లలో పదిమంది టిడిపి నేతలే ఉంటారు. ఏ సినీ నటుడుకి లేని క్రేజ్ సిఎం జగన్ ఉంది. ప్రజలంతా 175 స్థానాల్లో జగన్ ను గెలిపించడానికి రెడిగా ఉన్నారని అన్నారు.

## తెలుగుదేశంపార్టీ కార్యకర్తకు
# నారా భువనేశ్వరి పరామర్శ



**గూడూరు** గూడూరు నియోజకవర్గం, వాకాడు మండలం, తిరుమూరు గ్రామంలో కార్యకర్త పిడుగు వెంకటస్వామి కుటుంబాన్ని నారా భువనేశ్వరి శనివారం పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక 14-09-2023న గుండెపోటుతో మృతిచెందిన వెంకటస్వామి(55), చిత్రపటానికి నివాళులు అర్పించారు. భువనేశ్వరిని చూసి వెంకటస్వామి కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురైయారు. వెంకటస్వామి కుటుంబ సభ్యులను ఓదార్చిని భువనేశ్వరి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# రైలు కిందపడి ఓ గుర్తు తెలియని యువకుడు మృతి

**ఖమ్మం** ఖమ్మం నగరంలోని నర్తకి థియేటర్ వద్ద తెల్లవారుజామున రైలు పట్టాలపై ఓ గుర్తు తెలియని యువకుడీ మృతదేహాన్ని స్థానికులు గమనించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు.ఖమ్మం నుండీ విజయవాడ వైపు వెళ్ళే రైల్వే ట్రాక్ చింద్రమైన శరీర భాగాలను గుర్తించారు.రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని, పరిశీలించగా, యువకుడి వయసు సుమారు 25 సంవత్సరాలు ఉంటాయని, అతని వద్ద రాగి కడియం తప్ప ఎటువంటి ఆధారాలు లభించలేదని పోలీసులు తెలిపారు.మృతదేహాన్ని అన్నం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు అన్నం శ్రీనివాస్,ఫౌండేషన్ బృందం సహాయంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.మృతదేహాన్ని ఎవరైనా గుర్తించినట్లయితే రైల్వే పోలీసులను సంప్రదించాలని హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు కోరారు.

# భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ఆశయాలను కొనసాగిద్దాం

**బయ్యారం** ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో బయ్యారం మండల కేంద్రంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల సహాయ కార్యదర్శి గనేష్‌మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం 23 ఏళ్లకే తన ప్రాణాల్ని నవ్వుతూ వదిలేసిన భగత్ సింగ్ వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే అధికారికంగా నిర్వహించాలని భగత్ సింగ్ కు భారతరత్న ప్రకటించాలని, నిరుద్యోగ యువత కోసం భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ఏర్పాటు చేయాలని, భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, దేశం కోసం ప్రాణాలర్పించిన వారికి సరైన గౌరవాన్ని దక్కించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.రానున్న ఎన్నికల్లో యువత ముందుండి మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు.భగత్ సింగ్ చరిత్రని పాఠ్య పుస్తకాలలో లికించాలని అన్నారు.మహనీయులకు అరుదైన గౌరవం అందించే విధంగా ప్రభుత్వాలు మంచి పాత్ర పోశించాలని అన్నారు.భగత్ సింగ్ విగ్రహాన్ని టాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సురేష్, కుమార్,క్రాంతి,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మార్పు ప్రజలను మోసం చేయడమే

వ్యతిరేకం లేదు. కానీ నైతికతేనా అన్న ప్రశ్న వస్తోంది. రాజకీయాల్లో నైతికత అనే ప్రశ్నకు ఇప్పుడు తావు లేదు.

### అన్ని పార్టీలదీ అదే దారి

అధికార పార్టీ సభ్యులుగా ఉన్నప్పటికీ తమకు అంతకు మించిన పదవి వస్తుందన్న ఆశతోనే రాజకీయ నేతలు దూకుళ్లకు సిద్దమవుతున్నారు. అలాగే విపక్షంలో ఉండలేక చాలా మంది దూకేస్తున్నారు. ఇలాంటి నేతలు ఉన్నప్పుడు వారిని తమకు అనుకూలంగా మార్చుకోవడంలో అన్ని పార్టీలు అదే వ్యూహాన్ని అమలు చేస్తాయి. కాకపోతే అధికారంలో ఉన్న వారికి మాత్రమే ఈ అడ్వాంటేజ్ ఉంటుంది. చరిత్రలో కాంగ్రెస్ పార్టీ అలాంటివి చాలా చేసింది. అందుకే ఇప్పుడు బీజేపీ చేసినా గతంలో కాంగ్రెస్ కూడా చేసింది కదా అన్న అభిప్రాయమే వినిపించింది. బీఆర్ఎస్ కాంగ్రెస్ ఎమ్మెల్యేల్ని విలీనం చేసుకున్నప్పుడు అదే చెప్పింది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే చెబుతోంది. మీరు చేశారు కదా అని బీఆర్ఎస్ నేతల్ని ప్రశ్నిస్తోంది. కానీ అన్ని రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యానికి చేస్తున్న నష్టాన్ని మాత్రం గ్రహించలేకపోతున్నాయి. కుల, మత , ప్రాంతాల ఆధారంగా పుట్టిన పార్టీల్లో ఎదుగుతున్న నేతలు ఆయా పార్టీల్లో తమకు ప్రాధాన్యత ఉన్నంత వరకే ఉంటున్నారు. అధికారం అనుభవించినంత కాలం తాము ఉంటున్న పార్టీ భావజాలమే తమ నరనరాన ఉందని మీడియా ఎదుట నిరూపిస్తూ ఉంటారు. కానీ అధికారం పోయిన మరుక్షణం వారి భావజాలం అధికార పార్టీకి అనుకూలంగా మారిపోతుంది.

### ఈ రాజకీయ వైరస్‌కు మందు లేదు, ప్రజల్లో మార్పే నివారణ మార్గం

నయా రాజకీయ నేతల వ్యూహాలు భారత ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెబుతున్నాయి. మెజార్టీపై నిలబడే అతి పెద్ద డెమెక్రసీలో మెజార్టీ అనే దగ్గరకు చేరుకోవడానికి ఎన్నెన్నో మార్గాలు కనిపెడుతున్నారు. గతంలో ఫిరాయింపుల నిరోధక చట్టం చేసిన పార్టీలు అందులో లొసుగుల్ని కూడా పెట్టాయి. అధికార పార్టీకి ఎలాంటి హానీ జరగకుండా ప్రతిపక్షాలను తాము చిన్నాభిన్నం చేయవచ్చు కానీ విపక్ష పార్టీలు మాత్రం అధికార పార్టీ వైపు చూడకుండా ఉండేలా చట్టం చేసుకున్నారు. వ్యవస్థల్ని పకడ్బందీగా రూపొందించకపోతే తాత్కలిక లాభాలే అలా రూపొందించేవారికి వస్తాయి. తర్వాత వారే బాధితులవుతారు. దీన్ని గుర్తించినా చట్టాన్ని గట్టిగా అమలు చేయలేకపోతున్నారు. ఫిరాయింపుదారులను ప్రజలు ఓటుతో శిక్షిస్తే తప్ప మార్పు వచ్చే అవకాశం లేదు.

## అరెస్ట్‌ని సవాల్ చేస్తూ హైకోర్టుని ఆశ్రయించిన కేజ్రీవాల్

సవాల్ చేస్తున్నారు. తన అరెస్ట్ కూడా అక్రమం అని తేల్చి చెబుతున్నారు. ప్రస్తుతానికి కేజ్రీవాల్ తరపున న్యాయవాదులు ఆయనను బయటకు తీసుకొచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. నిజానికి కేజ్రీవాల్ తన అరెస్ట్‌ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్ విచారణకు సుప్రీంకోర్టు అంగీకరించింది. కానీ అంతలోనే ఆయన ఆ పిటిషన్‌ని ఉపసంహరించుకున్నారు. హైకోర్టులో న్యాయపోరాటం చేస్తామని ఆయన లాయర్‌లు వెల్లడించారు. అరెస్ట్ అయినా జైల్‌లో నుంచే పరిపాలిస్తానని కేజ్రీవాల్ ప్రకటించారు. దీనిపై బీజేపీ తీవ్ర విమర్శలు చేస్తోంది. గ్యాంగ్‌స్టర్‌లు మాత్రమే ఇలా ఆలోచిస్తారంటూ మండి పడింది. ఇక కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ ఓ వీడియో విడుదల చేశారు.

### జైల్‌లో నుంచి సందేశం..

జైల్‌లో కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజల్ని ఉద్దేశించి ఇచ్చిన సందేశాన్ని చదివి వినిపించారు. తాను ఎక్కడ ఉన్నా దేశానికే జీవితం అంకితం చేస్తానని కేజ్రీవాల్ చెప్పినట్టు ఆమె వెల్లడించారు. కొన్ని సంక్షేమ పథకాల్ని అమలు చేయలేకపోతున్నందుకు ఆయన విచారం వ్యక్తం చేసినట్టు చెప్పారు. త్వరలోనే బయటకు వస్తానన్న ధీమాతో ఉన్నట్టు వివరించారు. ఇదంతా మోదీ సర్కార్ కుట్రేనని సునీతా కేజ్రీవాల్ ఆరోపించారు. దేశ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తిని అక్రమంగా అరెస్ట్ చేశారని మండి పడ్డారు. ప్రతిపక్షాల్ని అణిచివేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎంపీ ఎన్నికలకు గులాబీ టీం రె"ఢీ"

సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్, నాగర్ కర్నూల్ నుంచి ఇటీవల బీఎస్పీ పార్టీకి గుడ్‌బై చెప్పి గులాబీ పార్టీలో చేరిన మాజీ సీనియర్ ఐపీఎస్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌కు అవకాశం కల్పించారు. వరంగల్ నుంచి సీనియర్ నేత, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కావ్య బరిలోకి దిగుతుండగా మరో కీలక స్థానమైన నిజామాబాద్ నుంచి సీనియర్ నేత బాజిరెడ్డి గోవర్ధన్ ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఇలా కీలక స్థానాలకు సీనియర్ నేతలు, సిట్టింగ్ ఎమ్మెల్యేలను బరిలోకి దింపుతున్న గులాబీ బాస్ మెజార్టీ స్థానాలను దక్కించుకొని సత్తా చాటాలని యోచిస్తున్నారు. అందులో భాగంగానే 16 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. హైదరాబాద్ స్థానం పెండింగ్‌లో పెట్టగా అది నామమాత్రమే కానుంది.

### బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా

1. ఖమ్మం – నామా నాగేశ్వర్ రావు
2. మహబూబాబాద్ (ఎస్టీ) – మాలోత్ కవిత
3. కరీంనగర్ – బోయినిపల్లి వినోద్ కుమార్
4. చేవెళ్ల – కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్
5. పెద్దపల్లి(ఎస్సీ) – కొప్పుల ఈశ్వర్
6. మహబూబ్ నగర్ – మన్నె శ్రీనివాస్ రెడ్డి
7. వరంగల్ (ఎస్సీ) – డాక్టర్ కడియం కావ్య
8. నిజామాబాద్ – బాజిరెడ్డి గోవర్ధన్
9. మెదక్ – పి .వెంకట్రామి రెడ్డి
10. జహీరాబాద్ – గాలి అనిల్ కుమార్
11. ఆదిలాబాద్(ఎస్టీ) – ఆత్రం సక్కు
12. మల్కాజిగిరి – రాగిడి లక్ష్మా రెడ్డి
13. నాగర్‌కర్నూల్ (ఎస్సీ) – ఆర్ .ఎస్ .ప్రవీణ్ కుమార్
14. సికింద్రాబాద్ – తీగుళ్ల పద్మారావు గౌడ్
15. నల్గొండ – కంచర్ల కృష్ణా రెడ్డి
16. భువనగిరి – క్యామా మల్లేష్
17. హైదరాబాద్ – పెండింగ్

త్యాగం చేసిన వాళ్లను మరువం

చూశాం. సోషల్ రీ–ఇంజనీరింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. సేవా భావంతో ఉన్న వాళ్లని రాజకీయాల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది అన్నారు. విభిన్న వర్గాల్లో ప్రత్యేకమైన ఆలోచనా ధోరణి ఇప్పుడిప్పుడే పెరుగుతోంది. వివిధ రంగాల్లో స్థిరపడిన వారికి కూడా రాజకీయాల్లోకి వచ్చి సేవ చేయాలనే ఆలోచనలు కలుగుతున్నాయన్నారు. రాజకీయాలను ఇంకా ప్రక్షాళన చేయగలిగితే.. మరింత మంది మంచి వారు వస్తారు. రాగద్వేషాలకు, రికమెండేషన్లకు అతీతంగా అభ్యర్థుల ఎంపిక జరిగింది. ఈ మూడు పార్టీల వేసిన పునాది భవిష్యత్తుకు ఊతమిచ్చేలా ఉండాలని ఆకాక్షించారు. వైఎస్ జగన్ లాంటి సీఎంను చూడలేదు. జగన్ రాజకీయాన్ని వ్యాపారం చేసేశాడు. జగన్ నోరు తెరిస్తే పచ్చి అబద్దాలే. తప్పు చేశారని ఎవరైనా అంటే కేసులు పెట్టేస్తారు అంటూ మండిపడ్డారు. ప్రతి ఒక్కటీ ఫేక్. బీజేపీ అధ్యక్షురాలు రాజీనామా చేసేశారని ఫేక్ లెటర్ పెట్టేసి ప్రచారం చేశారు. ఇది తాత్కాలిక పొత్తు అని నా పేరుతో ఫేక్ లెటర్లు వదిలారు. పురంధేశ్వరి నా కుటుంబ సభ్యురాలే కావచ్చు కానీ, ఆమె ముప్పై ఏళ్లకు పైగా వేరే పార్టీల్లో ఉన్నారు. ఆమె విషయంలో ఎన్నో తప్పుడు వార్తలు రాశారు. జనసేన మీద పవన్ మీద అలాగే తప్పుడు ప్రచారం చేశారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్క్ షాప్‌నకు అభ్యర్థులతో పాటు వారు నియమించుకున్న పోల్ మేనేజ్మెంట్ మేనేజర్లను ఆహ్వానించారు. అందరికీ ప్రత్యేకమైన శిక్షణ ఇస్తున్నారు. బీజేపీ జనసేన నేతలు కూడా వర్క్ షాప్‌లో పాల్గొన్నారు.

## ఇసుక తవ్వకాలపై ప్రభుత్వం కీలక నిర్ణయం

చర్యలు చేపట్టింది. ఈ మేరకు కలెక్టర్లకు పరిశ్రమలు, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి మహేశ్ దత్ ఉత్తర్వులు జారీ చేశారు. తమ ప్రాంతాల్లోని ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించకుండా అందుబాటులో ఉంచాలని గ్రామీణ ప్రాంత ప్రజల నుంచి పలు విజ్ఞప్తులు అందడంతో ఈ నిర్ణయం తీసుకుంది. గ్రామాల్లో నిర్మాణాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమీప వాగుల నుంచి ఇసుకను ఉచితంగా రవాణా చేసేందుకు అనుమతించాలని ప్రభుత్వం భావిస్తోంది. అవసరం ఉన్న వారు ట్రాక్టర్లు, ఎడ్ల బండ్ల ద్వారా ఉచితంగా ఇసుక రవాణా చేసుకునేందుకు అధికారులు అనుమతిస్తారు. ఇసుక రవాణాలో నిబంధనలు పాటించాలని గనుల శాఖ కార్యదర్శి ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. రాష్ట్ర ఇసుక మైనింగ్ నిబంధనలు – 2015 కచ్చితంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఇసుక తవ్వకాలు, స్థానికంగా నిర్మాణాలకు అందుబాటులో ఉంచడం, రవాణా, ఇళ్ల నిర్మాణ పథకాలకు ఉచిత ఇసుక సరఫరా వంటి నిబంధనలు పాటించాలన్నారు. ఒకవేళ ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలు

తిరస్కరించడంతో ఇప్పుడు వాటిని మళ్లీ పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు అనుగుణంగా యూనిఫాం పాలసీని రూపొందించాలంటూ విద్యుత్ శాఖ పరిధిలోని అన్ని కార్పొరేట్ ఆఫీసులకు సీఎండీ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో కారుణ్య నియామకం కోసం అప్లయ్ చేసుకున్నవారికి మళ్లీ అప్లికేషన్ ప్రొఫార్మా (ఫార్మాట్)ను రూపొందించాలని సూచించారు. మరోసారి దరఖాస్తు చేసుకోడానికి వారికి అవకాశం కల్పించనున్నారు. చనిపోయిన ఉద్యోగుల పిల్లల/జీవిత భాగస్వామికి మాత్రమే కాకుండా విధి నిర్వహణకు శారీరకంగా స్థోమత లేని ఉద్యోగుల విషయంలోనూ కారుణ్య నియామకాలకు అవకాశం ఇవ్వాలని తాజా ఉత్తర్వుల్లో సీఎండీ వెల్లడించారు. దీంతో ఆయా కుటుంబాలకు ఊరట లభించనుంది.

## ఉన్నతాధికారుల మెడకు ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో హాట్ టాఫిక్‌గా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటికే ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును అరెస్ట్ చేసి విచారిస్తుండగా మరింత మంది ఉన్నతాధికారుల పాత్ర ఉన్నట్టు బయటపడుతోంది. ఇద్దరు అదనపు ఎస్పీలను అదుపులోకి తీసుకున్న పంజాగుట్ట పోలీసులు వారిని విచారించారు. గతంలో ఇంటెలిజెన్స్‌లో పనిచేసిన భుజంగరావు, ప్రస్తుతానికి ఇంటెలిజెన్స్‌లో పనిచేస్తున్న తిరుపతన్నను అదుపులోకి తీసుకొని విచారించారు. అయితే ప్రణీత్ రావు విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. అప్పటి ఓఎస్డీ ప్రభాకర్ రావు ఆదేశాలతోనే ప్రతిపక్షనేతల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ప్రణీత్ రావు వెల్లడించారు. ఎస్ఐబీలో ప్రభాకర్ రావు సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. నల్గొండ ఎస్పీగా పని చేస్తున్న సమయంలోనే ఎస్పీతో పరిచయం ఏర్పడిందని ప్రణీత్ తెలిపారు. తనతో పాటు మరికొందరిని ఎస్ఐబీలోకి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ఇక ప్రణీత్ రావుకు యాక్సిలరేటరీ ప్రమోషన్ ఇప్పించేందుకు ప్రభాకర్ రావు ఉన్నతాధికారులపై ఒత్తిడి చేసినట్లు తెలిసింది. ప్రణీత్ రావు ప్రమోషన్ ఫైల్ తిప్పి పంపడంతో ఓ ఉన్నతాధికారిపై అప్పటి ముఖ్యనేతకు ప్రభాకర్ రావు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ప్రణీత్ రావుకు ప్రమోషన్ ఇచ్చి తీరాల్సిందేనంటూ పట్టడంతో పాటు ప్రమోషన్ ఫైల్‌పై సంతకం చెయ్యాలంటూ ప్రభుత్వ పెద్దలతో ఉన్నతాధికారికి ఫోన్ చేయించినట్లు తెలిసింది. అనంతరం తన సొంత సైన్యంతో 2017లో ప్రభాకర్ రావు విదేశీ పర్యటనకు వెళ్లారు. రష్యా , ఇజ్రాయెల్‌లో పర్యటించి అక్కడి నుంచే నిఘా పరికరాల కొనుగోలు చేశారు. నిఘా పరికరాల కొనుగోలులో రవిపాల్ అనే సాంకేతిక నిపుణుడి సహకారం తీసుకున్నట్లు విచారణలో వెల్లడైంది. ఇజ్రాయెల్ నుంచి హై ఎండ్ నిఘా పరికరాలు కొనుగోలు చేశారు. టార్గెట్ చేసిన వ్యక్తులకు మూడువందల మీటర్ల దూరం నుంచే వారి ఫోన్లు ట్యాప్ చేసే సామర్థ్యం ఉన్న ట్యాపింగ్ పరికరాలు తెప్పించారు. 2018 నుంచి పూర్తి స్థాయిలో ప్రతిపక్షనేతలపై ప్రభాకర్ రావు నిఘా పెట్టించినట్లు తెలిసింది. రేవంత్ కుటుంబసభ్యులు, బంధువులపైనా నిఘా ఉంచినట్లు విచారణలో వెల్లడైంది. రేవంత్‌తో మాట్లాడిన వారి వివరాలు గత ప్రభుత్వంలోని ముఖ్యులకు ప్రభాకర్ రావు చేరవేసినట్లు తెలిసింది. ప్రతిపక్ష నేతలతో పాటు డిపార్ట్‌మెంట్‌లోని ఉన్నతాధికారులు, బీఆర్ఎస్ నేతల ఫోన్ సంభాషణలను తన టీం రికార్డు చేసినట్లు ప్రణీత్ రావు ఒప్పుకున్నాడు.

## వైసీపీ మేనిఫెస్టోలో కీలకాంశాలు

జగన్ పాల్గొంటారు. అనంతరం చిత్తూరు జిల్లాలో ప్రవేశిస్తారు జగన్. ఏప్రిల్ 2, 3, 4 తేదీల్లో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఈ సభలు జరుగనున్నాయి. 2వ తేదీన పీలేరులో బహిరంగ సభలో పాల్గొంటారాయన. 3వ తేదీన సాయంత్రం తిరుపతి పార్లమెంట్ పరిధిలో జగన్ బస్సు యాత్ర ఉంటుంది. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి, నాయుడుపేటల్లో బహిరంగ సభలకు హాజరవుతారు. మేమంతా సిద్ధం బస్సు యాత్ర, బహిరంగ సభలపై చిత్తూరు జిల్లా మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్ కే రోజా తిరుపతిలో సమీక్ష నిర్వహించారు. తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి, ఎమ్మెల్యే బియ్యపు మధూసూదన్ రెడ్డి, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, జిల్లాకు చెందిన పార్టీ నాయకులు ఇందులో పాల్గొన్నారు. మేమంతా సిద్ధం పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రోజా మాట్లాడారు. మరోసారి వైసీపీని గెలిపించడానికి, జగన్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతీ హామీనీ జగన్ నెరవేర్చారని, తండ్రి తగ్గ తనయుడుగా పాలన అందించారని చెప్పారు. 2014 తరహాలో చంద్రబాబు మళ్లీ మూడు పార్టీలను వెంటేసుకుని ప్రజలను మోసం చేయడానికి వచ్చాడని, ఈ కూటమిని జనం నమ్మరని వ్యాఖ్యానించారు. నవరత్నాల తరహాలో సరికొత్త మేనిఫెస్టోను జగన్ విడుదల చేయబోతోన్నారని రోజా అన్నారు. అన్ని వర్గాల వారినీ ఆకట్టుకునేలా మేనిఫెస్టో ఉండబోతోందని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నింటినీ జగన్ నెరవేరుస్తారని రోజా ధీమా వ్యక్తం చేశారు. ఏ సినీ నటుడుకి లేని క్రేజ్ జగన్‌కు ఉందని, ఈ బస్సు యాత్రలో ఆ విషయం మరోసారి రుజువు కాబోతోందని రోజా పేర్కొన్నారు. గాయత్రి మంత్రంలో 24 అక్షరాలే ఉంటాయని, అందుకే 24 సీట్లు తీసుకున్నానంటూ చెప్పిన పవన్ కల్యాణ్ ఇప్పుడు 21 సీట్లకు ఏం సమాధానం చెప్పాలో తెలియట్లేదని, త్రివిక్రమ్ రాసివ్వలేదేమోనని ఎద్దేవా చేశారు.

## మీకసలు సిగ్గుందా.?

అమరావతి (ప్రశ్న న్యూస్) వైజాగ్ డ్రగ్స్ వ్యవహారానికి సంబంధించి టీడీపీ, వైసీపీ, బీజేపీలపై షర్మిల విమర్శలు గుప్పించారు. అసలు ఆ మూడు పార్టీలకు అసలు సిగ్గుందా అని ప్రశ్నించారు. ఈ మేరకు ట్విటర్‌లో షర్మిల పోస్టు పెట్టారు. దేశానికి అన్నం పెట్టే ఆంధ్రప్రదేశ్‌ను ఉడ్తా ఆంధ్రప్రదేశ్‌గా మార్చారంటూ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఇండియాలో ఏ మూల డ్రగ్స్ దొరికినా దాని మూలాలు మాత్రం ఏపీలో కనిపిస్తున్నాయని ఆరోపించారు. “ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణ. ఇప్పుడు డ్రగ్స్ సప్లై చేసే డ్రగ్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా. గంజా, హెరాయిన్, కొకైన్ ఏది కావాలంటే అది దొరికే ఉడ్తా ఆంధ్రప్రదేశ్. ఇండియాలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఏపి వైపే. మొదటి 5 ఏళ్లు టీడీపీ, తర్వాత 5 ఏళ్లు వైసీపీ. 10 ఏళ్లలో రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాలకు కేరాఫ్ గా మార్చేశారు. డ్రగ్స్ రవాణా, వాడకంలో నెంబర్ 1 ముద్ర వేశారు.” అంటూ షర్మిల ట్వీట్ చేశారు. ఇక 25 వేల కేజీల డ్రగ్స్‌తో కంటైనర్ విశాఖతీరానికి చేరితే పార్టీలన్నీ ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారని షర్మిల ఆరోపించారు. “25 వేల కేజీల భారీ మాదక ద్రవ్యాలు బ్రెజిల్ నుంచి విశాఖ తీరం చేరితే తమ తప్పు ఏమీ లేదని ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్న టీడీపీ, వైసీపీ, బీజేపీ పార్టీలకు సిగ్గుండాలి. కేంద్ర రాష్ట్రాల నిఘా వ్యవస్థ సపోర్ట్ లేకుండా వేల కోట్ల డ్రగ్స్ తీరానికి ఎలా చేరుతాయి.? డ్రగ్స్ మాఫియాతో మీకు లింకులు లేకుంటే ఇది సాధ్యమయ్యే పనేనా.? మీ అండదండలతోనే కదా డ్రగ్స్ రవాణాలో ఏపి “సేఫ్ హెవెన్” గా మార్చింది.?” అని షర్మిల ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇక వైజాగ్ డ్రగ్స్ వ్యవహారంలో తెర వెనుక ఎంతటి వాళ్లున్నా నిజాలు నిగ్గు తేల్చాలని షర్మిల డిమాండ్ చేశారు. ఈ కేసులో వాస్తవాలను సీబీఐ బయటపెట్టాలన్నారు. ఆసియాలోనే అతి పెద్ద డ్రగ్ డీల్ గా పరిగణించే ఈ మాఫియా వెనుక ఎవరున్నారో తేల్చేందుకు, పారదర్శక విచారణ కోసం సిట్టింగ్ జడ్జితో కమిటీ వేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

## నేను చేరలేని దూరం కాదు, దొరకనంత దుర్గం కాదు

ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులను ఆయన నేరుగా కలుసుకున్నారు. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసానికి భారీగా వచ్చిన వారి సమస్యలను నేరుగా వినడంతో పాటుగా.. వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో కొన్ని సమస్యలను కోడ్ అనంతరం పరిష్కరిస్తానని భరోసా ఇచ్చినట్లు సమాచారం.

### ఏం ట్వీట్ చేశారంటే.?

ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. ‘నేను చేరలేని దూరం కాదు దొరకనంత దుర్గం కాదు సామాన్యుడు మనిషిని నేను సకల జన హితుడను నేను.’ అంటూ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

## ప్రకాశంజిల్లాలో విశాఖ డ్రగ్స్ ప్రకంపనలు

**ఒంగోలు** విశాఖలో భారీగా పట్టుపడ్డ నిషేధిత డ్రగ్స్ను దిగుమతి చేసుకున్నది ప్రకాశంజిల్లాకు చెందిన వ్యాపారస్థులు కావడంతో జిల్లావాసులు ఉలిక్కిపడ్డారు. నాగులుప్పలపాడు మండలం ఈదుమూడికి చెందిన కూనం కుటుంబానికి చెందిన సంధ్య ఆక్వా ఎక్స్పోర్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ బ్రెజిల్ నుంచి సముద్ర మార్గం ద్వారా విశాఖకు రొయ్యల మేత పేరుతో డ్రైఈస్ట్ను దిగుమతి చేసుకుంది. అయితే ఈ డ్రైఈస్ట్ పేరుతో వచ్చిన కంటైనర్లో 25వేల కిలోల డ్రగ్స్ ఉన్నాయంటూ సిబిఐ సోదాలు చేసి కేసు నమోదు చేయడంతో దేశవ్యాప్తంగా కలకలం రేగింది. సంధ్యా ఆక్వా కంపెనీ నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి వాసులది కావడంతో డ్రగ్స్ దందాపై ప్రకాశంజిల్లా వాసుల్లో తీవ్ర చర్చకు దారితీసింది.

## పవిత్ర గ్రంధం ఖురాన్ చదవడం ద్వారా మానసిక ప్రశాంతత

**ఖమ్మం** పవిత్ర గ్రంథం ఖురాన్ ను చదవడం.. నేర్వడం.. ఆచరించడం.. ద్వారా ప్రతి మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని ముఫ్తీ మహ్మద్ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ అన్నారు. ఎప్పుడైతే మనిషి ప్రశాంతంగా ఆలోచించడం మొదలుపెడతాడో.. అప్పుడు సమాజంలో ఏ సమస్యలు తలెత్తబోవని, తద్వారా అది మానవాళి వికాసానికి దోహదం చేస్తుందని అన్నారు. ఖమ్మం నగర శివారు గొల్లగూడెంలోని తాలిముల్ ఇస్లాం మదర్సాలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక తరావీహ్ నమాజ్ ద్వారా తొమ్మిది రోజుల్లోనే ఖురాన్ పఠనం పూర్తి చేశారు. ఈ సందర్భంగా మదర్సాలో జరిగిన ఖత్మే ఖురాన్ వేడుకలో ముఫ్తీ రవూఫ్ ఖాన్ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. నేటి తరం పిల్లలు ఖురాన్ ను ప్రేమించడం.. గౌరవించడం గురించి నేర్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని గుర్తు చేశారు. మనిషి తన జీవితాన్ని పరిపూర్ణం చేసుకోవాలంటే విశ్వాసం ఒక్కటే ఆయుధమని ఆయన అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ అల్లా పై విశ్వాసం తో జీవించడం నేర్చుకోవాలన్నారు. ఇస్లాం ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరు.. మరో పది మందికి చేరవేయాలని సూచించారు. తమ పక్కన ఉండే పొరుగువారి ఆకలి ని తీర్చమనే గొప్ప మానవతను చాటి చెప్పిందే ఇస్లాం అన్నారు. అందుకే ఇస్లాం ను ఇతరులు చూసి నేర్చుకునే విధంగా ముస్లింలు ఆచరణ ఉండాలని హితవు పలికారు. అంతకు ముందు జరిగిన ఇఫ్తార్ విందు కు నగర నలుమూలల నుంచి ముస్లింలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**అనంతపురం** అనంతపురం జిల్లా బుక్కరాయ సముద్రం మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోటరీ పురం గ్రామం ఎస్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. అనంతపురం–తాడిపత్రి జాతీయ రహదారిలో ద్వి చక్ర వాహనంలో వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల బస్సు వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో మృతి చెందిన వారిని ఏసన్న , బడప గా పోలీసులు గుర్తించారు. వీరిది కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం పెద్దముడియం మండలం బలపనూరు గ్రామస్థులుగా పోలీసులు గుర్తించారు. ప్రమాదానికి కారణమైనా పీవీకేకే కళాశాల బస్సును అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోరాటాలకు భగత్ సింగ్‌ని స్ఫూర్తిగా తీసుకోవాలి

**పరవాడ** మండల కేంద్రం పరవాడలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా సంత బయలు వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి సిఐటియు ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ భగత్ సింగ్ ,సాధిస్తాం భగత్ సింగ్ ఆశయాలను అని నినాదాలు చేశారు .భగత్ సింగ్ జీవితం నేటి యువతకు ఎంత ఆదర్శంగా ఉంది. దేశంలో కుల, మతాల మధ్య చిచ్చులేపి పబ్బం కడుపున నేటి బిజెపి మతోన్మాదం విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ పూనారు. దేశంలో కార్పొరేట్ శక్తులు కొమ్ముకాస్తున్న ప్రభుత్వాలు పై భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వాసంశెట్టి రవి,వాసంశెట్టి దేవరాజు, ఏ నాగరాజు,ఈశ్వరరావు,శంకర్,ముని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

**తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలిలో సిపిఎం నాయకులు,కార్మికుల ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్గుర్ సుఖదేవ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ 1907 వ సంవత్సరం లయల్పూర్ జిల్లాలో భంగా గ్రామంలో జన్మించిన భగత్ సింగ్ చిన్నప్పటి నుండే గద్దర్ వీరులు,స్వాతంత్ర పోరాట యోధుల ఉద్యమాలకు ఆకర్షితులై చదువుకునే రోజుల నుండే స్వతంత్ర పోరాటంలో పాలుపంచుకున్నారని తెలిపారు. ముఖ్యంగా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి విద్యార్థుల్ని,యువకుల్ని పెద్ద ఎత్తున ఉద్యమాల్లోకి తీసుకురావడంలో కీలక పాత్ర వహించారని తెలిపారు. వారి స్వార్థం కోసం కాకుండా దేశం కోసం అతి చిన్న వయసులోనే నవ్వుతూ ఉరి కంభం ఎక్కిన విప్లవ వీరుడని కొనిఆడారు. 1931 మార్చ్ 23న నవ్వుతూ ఉరికంభం ఎక్కిన భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవుల యొక్క స్ఫూర్తితో యువకులు స్వతంత్ర పోరాటంలో పాల్గొనడం వల్లే స్వతంత్రం సిద్ధించిందని,భగత్ సింగ్ సేవలు మరువలేనివని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులను స్మరించుకుందాం

**– సిపిఐ (యం యల్ )లిబరేషన్ పార్టీ**

**నంద్యాల** దేశ స్వాతంత్ర్యనీ కోసం అలుపెరుగని పోరాటం చేసి చిన్న వయసు లోనే ఉరికొయ్యలను ముద్దాడిన మహనీయులైన భగత్ సింగ్ సుకుదేవ్ రాజ్ గురు 93వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు నంద్యాల పట్టణంలోని సిపిఐ (యం యల్ )పార్టీ ఆధువరయ్యంలో ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఆ పార్టీ నాయకుడు గాలి రవిరాజ్ మాట్లాడుతు దేశ స్వాతంత్రం కోసం అలుపెరుగనిపోరాటం చేసి నునూగూ మీసాల వయసు లోనే ఊరికొయ్యలను ముద్దాడి భారతమాతకు దాస్య విముక్తి కలిగించే పోరాటం లో తెల్లవాడి గుండెలను చీల్చి చెందాడిన వీర యోధులని అలాంటి వారిని ఇప్పుడున్న యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో రమేష్ బాబు శివ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

## మాస్కో ఉగ్రదాడి ఘటనలో అంతకంతకూ పెరుగుతోన్న మృతుల సంఖ్య

**మాస్కో :** రష్యా రాజధాని మాస్కోలో జరిగిన భారీ ఉగ్రదాడి ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య తాజాగా 115కు పెరిగినట్లు క్రెమ్లిన్ అధికారులు తాజాగా ప్రకటించారు. సుమారు 140 మందికిపైగా గాయపడినట్లు తెలిపారు. మరోవైపు ఈ ఘనటలో ఇప్పటి వరకూ 11 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. అరెస్టైనవారిలో నలుగురు ఉగ్రవాదులు ఉన్నట్లు సమాచారం. శుక్రవారం రాత్రి ప్రముఖ రష్యన్ రాక్ బ్యాండ్ ఫిక్‌నిక్ సంగీత కార్యక్రమం జరుగుతున్న క్రాకస్ సిటీ కన్సర్ట్ హాల్‌లోకి ప్రవేశించిన దుండగులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనకు తామే బాధ్యులమని ఐఎస్ఐఎస్ ప్రకటించింది. తొలుత కన్సర్ట్ హాల్‌లోకి ప్రవేశించిన దుండగులు అక్కడున్నవారిపై కాల్పులు జరిపి బీభత్సం సృష్టించారు. మ్యూజిక్ షో ముగియడంతో బయటకు వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా కాల్పులు జరిపారు. అయితే ఏం జరుగుతుందో తెలియక అక్కన్నవారు సీట్ల మధ్య దాక్కున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. హాలులో చిక్కుకున్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

**నెలక్రితమే హెచ్చరించామన్న అమెరికా..**

ఈ ఉగ్రదాడి ఘటనపై అగ్రరాజ్యం అమెరికా స్పందించింది. ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందని నెల రోజుల క్రితమే రష్యాను హెచ్చరించినట్లు తెలిపింది. మాస్కోలో ఉగ్ర ఘటనపై వైట్‌హౌస్ జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి అడ్రియెన్నీ వాట్సన్ మాట్లాడుతూ.. మాస్కోలో ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందని నెల రోజుల క్రితమే అమెరికా ప్రభుత్వానికి నిఘా వర్గాల నుంచి సమాచారం అందినట్లు చెప్పారు. కాన్సర్ట్‌లు, ప్రజలు ఎక్కువగా గుడిగూడే ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు జరగొచ్చని నిఘా వర్గాలు హెచ్చరించినట్లు పేర్కొన్నారు. ఈ సమాచారాన్ని వాషింగ్టన్ వెంటనే రష్యా అధికారులకు అందించినట్లు తెలిపారు. ఏదైనా నిఘా సమాచారం అందిన వెంటనే అమెరికా ఆయా దేశాలను అలర్ట్ చేస్తుందని ఈ సందర్భంగా వాట్సన్ పేర్కొన్నారు.

**ఉక్రేనియన్ల పాత్రను దాస్తున్న అమెరికా.. ఆరోపించిన రష్యా** ఉగ్రదాడిలో ఉక్రెనియన్ల పాత్ర ఉన్నట్లు రష్యా అనుమానం వ్యక్తంచేస్తోంది.

దాడికి సంబంధించి ముందే హెచ్చరించామని చెప్పిన అమెరికా.. అందులో ఉక్రేనియన్ల పాత్రకు సంబంధించిన విషయాన్ని దాచిపెడుతున్నదని ఆరోపించింది.

# ఎందరికో మార్గదర్శకుడు చిరంజీవి

## అభినందనలు తెలిపిన అల్లు అరవింద్

సౌత్ ఇండియా ఫిలిం ఫెస్టివల్ హైదరాబాద్‌లో వేడుకగా జరిగింది. అగ్ర కథానాయకుడు చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేశారు. చిరంజీవికి పద్మవిభూషణ్ వచ్చినందుకుగాను సినీ ప్రముఖులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. చిరు గురించి నిర్మాత అల్లు అరవింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ కుటుంబం నుంచి ఎంతోమంది ఇండస్ట్రీలోకి అడుగుపెట్టేందుకు బాట వేసింది ఆయనేనన్నారు. 'పవన్‌కల్యాణ్ నుంచి అల్లు శిరీష్ వరకూ.. అందరూ ఆయన వేసిన బాటలో నడుస్తూ సినీ పరిశ్రమలో కెరీర్ నిర్మించుకున్నారు. అంత పెద్ద రహదారి వేశారాయన అని అన్నారు. ఎంతో మంది యువ నటీనటులకు ఆయన స్ఫూర్తిగా నిలిచారన్నారు. చిరంజీవి సినీ కెరీర్, ఆయన ఎదుర్కొన్న సవాళ్లపైనా మాట్లాడారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, ఆహా సంస్థలు సంయుక్తంగా సౌత్ ఇండియా ఫిలిం ఫెస్టివల్‌ని నిర్వహించాయి. శుక్రవారం ఉదయం జరిగిన చర్చా కార్యక్రమాల్లో సినీ ప్రముఖులు, విమర్శకులు, విశ్లేషకులు పాల్గొన్నారు. నిర్మాత స్వప్న దత్, ఎస్‌కేఎన్,



సుస్మితా కొణిదెల, ఆనంద్ దేవరకొండ తదితరులు పాల్గొని.. తమ తదుపరి చిత్రాల విశేషాలు పంచుకున్నారు. సినీ రంగంలో వస్తోన్న మార్పులపై అభిప్రాయాలు తెలియజేశారు.

సాయంత్రం జరిగిన కార్యక్రమంలో యువ నటీనటులు సందడి చేశారు. తేజ సజ్జా డ్యాన్స్‌తో అలరించారు.

# 90ఏళ్లు పూర్తి చేసుకున్న చిత్ర పరిశ్రమ

## – మలేషియా వేదికగా వేడుకలు: మంచు

తెలుగు చలన చిత్ర పరిశ్రమ 90 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్లు 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు తెలిపారు. ఈ వేడుకల ద్వారా ఫండ్ రైజ్ చేయనున్నట్లు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న 'మా' సభ్యుల బాగోగుల కోసం వాటిని ఉపయోగించనున్నామన్నారు. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ శనివారం ఉదయం నిర్వహించిన మీడియా సమావేశంలో మంచు మాట్లాడారు. మలేసియా వేదికగా జులై నెలలో వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సినీ పెద్దలతో చర్చించి.. వారి ఆశీస్సులు తీసుకుని తేదీని ప్రకటిస్తాం. ఈ మేరకు జులైలో షూటింగ్‌లకు మూడు రోజులపాటు సెలవులు ఇవ్వాలని కోరాం. దీనిపై ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు సానుకూలంగా స్పందించారు. దేశంలోని ఐదు అసోసియేషన్లతో 'మా' ఒప్పందం చేసుకుంది. తెలుగు చిత్ర పరిశ్రమ ఘన కీర్తిని చాటి చెప్పేందుకే ఈ వేడుకల నిర్వహణ అన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ ఇప్పుడు గొప్ప దశలో ఉంది. ఈ సమయంలో నటీనటులుగా ఉన్నందుకు గర్వపడుతున్నా. చిరంజీవికి పద్మవిభూషణ్ రావడం గర్వించాల్సిన విషయం అని మంచు తెలిపారు.



# మళ్లీ సినిమాలతో బిజీగా సాయిపల్లవి



సాయిపల్లవి నిజంగా టిపికల్ సౌతిండియన్. తను అందరిలాంటి ఆడపిల్ల కాదు. ఆమెలోని ఆత్మవిశ్వాసం.. ఆత్మగౌరవం.. నిజాయితీ.. ఆమె అందాన్ని రెట్టింపు చేస్తుంటాయి. సాటి తారలతో నిలబడితే ధృవతారగా మెరిసిపోతుంటుంది తను. అందుకే ఆమెకు అంతమంది అభిమానులు. 'గార్గి' తర్వాత సినిమాలకు విరామం ఇచ్చి, దేశంలోని పుణ్యక్షేత్రాలన్నీ తిరిగొచ్చిన ఈ బంగారుబొమ్మ.. ఇప్పుడిప్పుడే నిదానంగా మళ్లీ సినిమాలకు సైన్ చేస్తున్నది. తెలుగులో నాగచైతన్య 'తండేల్', తమిళంలో శివకార్తికేయన్ సినిమా ఇప్పటికే ఓకే చేసింది. అమిర్‌ఖాన్ కొడుకు హీరోగా రూపొందుతోన్న సినిమా ద్వారా బాలీవుడ్‌లో అరంగేట్రం చేయనున్నది. ఇక నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న 'రామాయణం'లో సీతగా నటిస్తున్న విషయం తెలిసిందే. మొత్తంగా మళ్లీ సాయిపల్లవి బిజీబిజీ అయిపోయింది. ఇక అసలు విషయానికొస్తే.. నటిగా ఇప్పటికే అన్ని వర్గాల ప్రేక్షకులనూ మెప్పించిన సాయిపల్లవి, త్వరలో మెగా ఫోన్ పట్టనుందట. ఈ విషయాన్ని స్వయంగా ఆమే తెలిపింది. 'నాకు డైరెక్షన్ చేయాలనే ఆలోచన ఉంది. దానికోసం నా అభిరుచికీ, ఆలోచనకూ తగ్గట్టు ఓ కథ కూడా రాసుకుంటున్నాను. ప్రస్తుతం అది ఆలోచన మాత్రమే. మరి నా కథకు నిర్మాతలెవరో నాకే తెలియదు. నాకు తెలిశాక మీకు చెబుతా' అంటూ అందంగా నవ్వేసింది సాయిపల్లవి శంతామరై.

## ఓటిటి బిజినెస్‌లోకి ఎన్టీఆర్



టాలీవుడ్ స్టార్ హీరోలు సినిమాలే కాకుండా ఇతర బిజినెస్‌ల్లోకి ఎంటర్ అవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మహేష్ బాబు, విజయ్ దేవరకొండ, అల్లు అర్జున్ థియేటర్ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇచ్చి సక్సెస్ సాధించారు. అయితే తాజాగా మరో స్టార్ హీరో మూవీ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఓటీటీ బిజినెస్‌లోకి ఎంటర్ అవుతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఓ ఓటీటీ సంస్థ తారక్ కు భారీ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఓటీటీకి చెందిన నిర్వహాకులు టాక్ షో ఒకటి ప్రారంభిస్తున్నామని దీనికి హోస్ట్ గా తారక్ వ్యవహరించాలని కోరినట్లు టాక్. అయితే ఈ షోకు రెమ్యునరేషన్ ఇవ్వడమా లేదా ఓటీటీలో భాగస్వామ్యం ఇవ్వడమా అనే దానిపై చర్చ జరుగుతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై తారక్ నుంచే రెస్పాన్స్ రావాల్సి ఉంది. సినిమాల విషయానికి వస్తే.. తారక్ ప్రస్తుతం కొరటాల శివతో దేవర అనే సినిమా చేస్తున్నాడు. ఈ చిత్ర దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా అనంతరం ప్రశాంత్ నీల్

# జూన్‌లో డబుల్ ఇస్మార్ట్ విడుదల



మాస్ ఆడియన్స్‌ను ఎంతగానో మెప్పించిన చిత్రం 'ఇస్మార్ట్ శంకర్'. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని నటించిన ఈ సినిమాకు సీక్వెల్‌గా 'డబుల్ ఇస్మార్ట్' సిద్ధమైన సంగతి తెలిసిందే. దీని విడుదల తేదీపై రామ్ కామెంట్ చేశారు. ఈ చిత్రాన్ని ప్రకటించినప్పుడే మార్చి 8న విడుదలచేస్తామని వెల్లడించారు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యం కావడంతో వాయిదా వేస్తున్నట్లు ఇటీవల తెలిపారు. తాజాగా రామ్ ఈ సీక్వెల్ విడుదల వివరాలను తెలిపారు. జూన్‌లో 'డబుల్ ఇస్మార్ట్'ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. అప్పటికి ఎన్నికల హడావిడి అంతా అయిపోతుందని.. అందుకే వాయిదా వేసినట్లు చెప్పారు. ఎట్టకేలకు రిలీజ్‌పై క్లారిటీ రావడంతో ఆయన ఫ్యాన్స్ సంతోషపడు తున్నారు. 2019లో విడుదలైన 'ఇస్మార్ట్ శంకర్' సూపర్ హిట్ కావడంతో దీన్ని హిందీతో సహా పలుభాషల్లో రీమేక్ చేశారు. అక్కడ కూడా విజయాన్ని అందుకుంది. అందుకే ఇప్పుడు డబుల్ ఇస్మార్ట్‌ను పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల చేయనున్నారు. చార్మి, పూరీ జగన్నాథ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. గతంలో ఈ సీక్వెల్ గురించి రామ్ మాట్లాడుతూ.. 'ఈ సారి వినోదం, యాక్షన్ అన్నీ డబుల్. మీ అందరికి డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వడానికి మేం తిరిగి వచ్చేశాం' అన్నారు.

# రాధాకృష్ణ దర్శకత్వంలో గోపీచంద్

టాలీవుడ్ నటుడు గోపీచంద్ మరో సాహసం చేయబోతున్నాడు. ప్రభాస్‌కు 'రాధేశ్యామ్' వంటి భారీ డిజాస్టర్ సినిమాను ఇచ్చిన రాధాకృష్ణతో తన తర్వాతి సినిమా చేయనున్నాడు. రాధాకృష్ణ దర్శకుడిగా పరిచయం అయ్యింది గోపీచంద్ సినిమాతో అన్న విషయం తెలిసిందే. రాధాకృష్ణ దర్శకత్వంలో గోపీచంద్ హీరోగా వచ్చిన చిత్రం జిల్. యూవీ క్రియేషన్స్ నిర్మించిన ఈ చిత్రం 2015లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా ఇచ్చిన విజయంతో ప్రభాస్‌తో రాధేశ్యామ్ సినిమా చేశాడు రాధాకృష్ణ. కానీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద అట్టర్ ప్లాప్‌గా నిలిచింది. అయితే చాలారోజుల తర్వాత రాధాకృష్ణ ఓ సినిమా చేయబోతుండగా.. ఈ మూవీలో గోపీచంద్ హీరోగా నటించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ మూవీ స్టోరీ లైన్‌ను గోపీచంద్‌కు వినిపించగా అతడు ఓకే చేసినట్లు టాక్. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్‌ను కూడా యూవీ క్రియేషన్స్ నిర్మించనుంది.



# ఫ్యామిలీ స్టార్ మూవీ ప్రమోషన్స్ షురూ

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే ఈ మూవీలో మృణాళ్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే మృణాళ్ కాకుండా మరో కొత్త కథనాయిక ఈ సినిమాలో నటిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో అమెరికన్ నటి 'మరిస్సా రోజ్ గార్డన్' ముఖ్య పాత్రలో నటించనున్నట్లు తెలుస్తుంది. అలాగే మజిలీ మూవీ హీరోయిన్ 'దివ్యాంశ కౌశిక్' ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ది గ్రేవ్, బ్లడ్ అండ్ బోన్, బ్లాక్ హార్ట్, వైల్డ్ సిటీ లాంటి చిత్రాలు మరిస్సాకి మంచి పేరు తెచ్చాయి. మైండ్ ఓవర్ మర్డర్ అనే టీవీ సిరీస్ కూడా ఆమెకి మంచి గుర్తింపు తీసుకోచ్చింది.కుటుంబ బాగోగులు చూసుకునే ఫ్యామిలీ మ్యాన్‌గా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవకొండ ఈ సినిమాలో కనిపించనున్నారు. కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్, సంగీతం: గోపీ సుందర్.



# విచారణకు సహకరించని ఎమ్మెల్సీ కవిత



- రౌస్ అవెన్యూ కోర్టుకు వివరించిన ఇడి
- కవితకు మరో మూడ్రోజుల కస్టడీ పొడిగింపు
- కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపర్చిన ఇడి
- ఐదు రోజుల కస్టడీ కోరగా మూడ్రోజులకు అనుమతి
- ఆమె ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నామన్న అధికారులు
- రక్తపోటు పెరిగిందని కోర్టుకు వివరించిన కవిత లాయర్లు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పొడగించింది. అలాగే ఆమెకు మెడికల్ చెకప్ చేయిస్తున్నామని ఇడి కోర్టుకు వివరించింది. కస్టడీ ముగియడంతో శనివారం కోర్టులో కవితను మాజరు పర్చిన ఇడి, మరో ఐదు రోజుల కస్టడీ కోరింది. అయితే కోర్టు కేవలం మూడ్రోజులు మాత్రమే అనుమతించింది. అంతకుముందు తమ విచారణకు కవిత సహకరించడం లేదని ఈడీ ఆరోపించింది. సమీర్ మహీంద్రతో కలిపి కవితను ప్రశ్నించాలని తెలిపింది. లిక్కర్ స్కామ్ లో రూ.కోట్లలో కిక్ బ్యాక్‌లు అందాయని ఈడీ పేర్కొంది. సౌత్‌గ్రూప్‌కు రూ.100కోట్లు చేరాయని ఆరోపించింది. కవిత ఫోన్ డేటాను తొలిగించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఈడీ కోర్టుకు తెలియజేసింది. అలాగే ఆమె కుటుంబ సభ్యుల వివరాలను ఇవ్వడం లేదని ఈడీ తరఫు లాయర్ ఆరోపించారు. కవిత మేనల్లుడి వ్యాపారానికి సంబంధించిన వివరాలు అడినట్లు ఈడీ తెలిపింది. ప్రస్తుతం కవిత మేనల్లుడి ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని ఈడీ పేర్కొంది. కవితను ఆమె మొబైల్ ఫోన్‌కు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ నివేదికతో విచారిస్తున్నామని ఈడీ తరఫు లాయర్ తెలియజేశారు. సోదాల్లో మేనల్లుడి ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన కవిత ఈ కేసుల రాజకీయ కోణంలో కుట్ర కేసుగా అభివర్ణించారు. ప్రస్తుతం కవిత ఈడీ విచారణను ఎదుర్కుంటున్నారు. అయితే విచారణ సమయంలో కవిత తీవ్రమైన రక్తపోటును ఎదుర్కుం టున్నారు. ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితికి సంబంధించి పీఎంఎల్ఏ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మందులు వాడుతున్నప్పటికీ రక్తపోటు నియంత్రణలోకి రావడం లేదని, ఈడీ అధికారులు వైద్య పరీక్షలు నివేదికలు అందించడం లేదని పిటిషన్‌లో తెలిపారు. వైద్య పరీక్షలు నివేదికలిచ్చేలా ఈడీకి ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానంలో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మెడికల్ రికార్డ్స్ రిపోర్ట్స్ అందించాలంటూ ఎమ్మెల్సీ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఈనెల 15 నుంచి కవిత ఈడీ కస్టడీలో ఉన్నారు. కస్టడీలో తనకు నిర్వహించిన మెడికల్ రిపోర్ట్స్ అందించాలని పిటిషన్‌లో కోరారు. అరెస్ట్ అయిన 15వ తేదీ నుంచి హైపర్ టెన్షన్‌తో కవిత ఇబ్బంది పడుతున్నారు. 15న న్యాయమూర్తి ముందు హాజరుపరిచిన సమయంలోనే హైపర్ టెన్షన్ విషయాన్ని తన న్యాయవాదికి కవిత చెప్పారు. ఆ విషయాన్ని కవిత తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లడంతో కవిత తరపు న్యాయవాదు లకు మెడికో లీగల్ రిపోర్ట్ అందించాలని ఈడీని న్యాయమూర్తి ఆదేశించారు. అయితే కోర్టు ఆదేశించిన తర్వాత కూడా కేవలం 15 ,16వ తేదీల మెడికల్ రిపోర్ట్ మాత్రమే అందించారని కవిత పిటిషన్‌లో వెల్లడించారు. తన తరపు న్యాయవాదులు కోరినప్పటికీ కస్టడీలోకి తీసుకున్నప్పటి నుంచి మెడికో లీగల్ రిపోర్ట్‌లు అందించలేదని తెలిపారు. 15, 16వ తేదీల్లో అందించిన మెడికల్ రిపోర్ట్స్‌లో రక్తపోటు 186/103 గా ఉందని, రక్తపోటు నియంత్రణ కోసం చిన్నపాటి ఇంజక్షన్ ఇచ్చినప్పటికిని రక్తపోటు 146/96 గా ఉందని ఎమ్మెల్సీ పిటిషన్‌లో పేర్కొన్నారు. హైపర్ టెన్షన్ తగ్గించేందుకు మెడిటేషన్ చేస్తున్నప్పటికీ తగిన ఫలితాలు కనిపించడం లేదని తెలిపారు. కస్టడీలో హైపర్ టెన్షన్ నియంత్రణలోకి రావడం లేదని.. 15వ తేదీ నుంచి అన్ని వైద్య పరీక్ష నివేదికను అందించాలని కవిత తన పిటిషన్ కోరారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత ఈడీ కస్టడీ విచారణ శనివారంతో ముగియనుండగా ఇడి కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పెంచింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ కస్టడీ మరో మూడ్రోజులు పొడిగించడం జరిగింది. అరెస్ట్ తర్వాత ఏడు రోజులపాటు ఈడీ కస్టడీకి తీసుకున్న సంగతి తెలిసిందే. కస్టడీ ముగియడంతో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో కవితను ఈడీ అధికారులు హాజరు పరిచారు. విచారించాల్సింది ఇంకా చాలా ఉందని.. ఈ కస్టడీలో కవిత నుంచి ఎలాంటి సమాచారం రాలేదని కోర్టుకు తెలపడంతో మూడ్రోజులపాటు కస్టడీకి న్యాయస్థానం ఒప్పుకుంది. కాగా.. ఐదు రోజుల కస్టడీ కావాలని కోరగా కోర్టు మాత్రం మూడ్రోజులకే అనుమతిచ్చింది. ఇదే కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను కూడా ఆరు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరారు. దీని బట్టి చూస్తే కేజ్రీవాల్, కవితను కలిపి విచారించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ నెల 15న ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గత శనివారం ఆమెకురు వారం రోజులపాటు రౌస్ అవెన్యూ కోర్టు కస్టడీ విధించింది. నేటితో కస్టడీ ముగియడంతో మధ్యాహ్నం 12.30 గంటలకు మళ్లీ కోర్టులో ప్రవేశపెట్టనుంది. కాగా, హైదరాబాద్‌లోని కవిత బంధువుల ఇండ్లపై ఈడీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. ఇదిలా వుంటే తనపై తప్పుడు కేసులు పెట్టారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అదుపులో ఉన్న కవిత.. కోర్టుకు వెళ్లే ముందు మీడియాతో మాట్లాడారు. తనపై కావాలని తప్పుడు కేసులు పెట్టారన్నారు. ఇది నకిలీ కేసు అని, పొలిటికల్ కుట్ర అని ఆరోపించారు. విచారణ సమయంలో అడిగిందే మళ్లీమళ్లీ అడుగుతున్నారని అన్నారు. ఈ కేసుపై చట్టపరంగా పోరాడుతామని అన్నారు. కవితను మరో ఐదు రోజుల పాటు ఈడీ కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోరింది. మెడికల్ టెస్టులు నిర్వహిస్తున్నామని కోర్టుకు ఈడీ వివరించింది. ఈడీ కస్టడీలో ఉన్న కవితను చూసేందుకు ఆమె భర్త అనిల్, ఇద్దరు కుమారులు రౌస్ అవెన్యూ కోర్టుకు వచ్చారు. బీఆర్ఎస్ నేతలు కూడా కోర్టు వద్దకు వచ్చారు. ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, సురేష్ రెడ్డి, మాలోత్ కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, పలువురు జాగృతి, బీఆర్ఎస్ శ్రేణులు వచ్చారు.

# దురుసుగా ప్రవర్తించిన పోలీస్ అధికారి

## - కోర్టుకు వివరించిన ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, (ప్రశ్న న్యూస్)** దిల్లీ పోలీసు అధికారి ఒకరు తనతో దురుసుగా ప్రవర్తించారని ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. గతంలో తమనేత మనీశ్ సిసోదియాను బలవంతంగా లాక్కెళ్లింది కూడా ఆయనేనని వెల్లడించారు. రౌజ్ అవెన్యూ కోర్టులో సమర్పించిన అప్లికేషన్‌లో ఈ విషయాన్ని పేర్కొన్నారు. తన భద్రతా వలయంలోని సిబ్బంది నుంచి ఆయన్ను తొలగించాలని కోరారు. అయితే ఈడీ సిబ్బంది తనతో మర్యాదగానే ప్రవర్తించారని వెల్లడించారు. ఈడీ వేసిన రిమాండ్ పిటిషన్ విచారణలో భాగంగా శుక్రవారం కేజ్రీవాల్‌ను రౌజ్‌అవెన్యూ కోర్టుకు తీసుకువచ్చారు. ఆ సమయంలో అసిస్టెంట్ కమిషనర్ ఏకే సింగ్ తనతో దురుసుగా ప్రవర్తించారని సీఎం వెల్లడించారు. గతంలోనూ ఆ అధికారిపై ఇలాంటి ఆరోపణలే వచ్చాయి. అప్పట్లో వాదనల అనంతరం కోర్టు గది నుంచి సిసోదియాను బయటకు తీసుకువస్తుండగా.. మీడియా ఆయన్ను చుట్టుముట్టింది. అప్పుడు సింగ్ విలేకర్ల ఫోన్లను తోసేశారు. 'రౌస్ అవెన్యూ కోర్టులో సిసోదియాతో ఓ పోలీసు దురుసుగా ప్రవర్తించారు. ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలి' అని దిల్లీ మంత్రి అతిషి డిమాండ్ చేశారు. ఆ దృశ్యాలపై కేజ్రీవాల్ (ంసలతినిట ఐ।తీసతిలిజీ) స్పందిస్తూ.. 'మనీశ్‌జీతో ఇలా దురుసుగా ప్రవర్తించే అధికారం పోలీసులకు ఉందా? లేదంటే ఇలా చేయమని పోలీసులను ఎవరైనా ఆదేశిస్తున్నారా?' అంటూ కేంద్రంపై పరోక్షంగా మండిపడిన సంగతి తెలిసిందే. కేజ్రీవాల్ అరెస్టు వేళ.. ఆప్ ఎమ్మెల్యే గులాబ్ సింగ్‌కు చెందిన ప్రాంగణాల్లో ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు.

ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించాయి. దీనిపై దిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ స్పందించారు. ప్రతిపక్ష నేతలందరినీ జైల్లో పెట్టడంలో భాజపా బిజీగా ఉందని ఈ దేశంతో పాటు ప్రపంచంలో ఉన్న ప్రజలందరికీ తెలుసని విమర్శించారు. ఇదిలా ఉంటే.. మద్యం కుంభకోణం కేసులో కేజ్రీవాల్‌ను ప్రత్యేక న్యాయస్థానం ఏడు రోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగించింది. దిల్లీ సీఎం అరెస్టు రాజకీయ కుట్రేనని ప్రతిపక్ష పార్టీలు ధ్వజమెత్తాయి.

# స్థాయిని దిగజార్చుకుంటున్న రేవంత్

## - కాంగ్రెస్ నేత విహెచ్ సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్, (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ సీనియర్ నేత వీ హను మంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదని వీహెచ్ ఆరోపించారు. రేవంత్ కొంత మంది నాయకుల వద్దకు వెళ్లి.. తన స్థాయిని దిగజార్చు కుంటున్నారని పేర్కొన్నారు. రేవంత్‌తో చాలా విషయాలు మాట్లాడాలి. అపాయింట్‌మెంట్ అడిగితే ఇవ్వడం లేదు. తక్కువ టైమ్‌లో సీఎం అయింది రేవంత్ రెడ్డి ఒక్కరే. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించింది కూడా ఆయనే అని స్పష్టం చేశారు. కానీ తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలను చూసి కాంగ్రెస్ కార్యకర్తలు బాధపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ క్యాడర్‌కు న్యాయం చేయకుండా.. పార్టీలు మారి వస్తున్నవారికి రేవంత్ ప్రాధాన్యత ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి ఒక్క సైడ్ వినకుండా రెండు సైడ్స్ వినాలని కోరుతున్నా. పార్టీ కార్యకర్తలలకు అన్యాయనీ చేయకండి. తాను రేవంత్ రెడ్డికి వ్యతిరేకం కాదు ఎవ్వరికి అన్యాయం జరగొద్దనేది తన ఆవేదన అని వీ హనుమంతరావు స్పష్టం చేశారు.

# శుక్రవారం రోజు హుండీ లెక్కింపు వద్దు

- భక్తుల మనోభావాలు దెబ్బతీయకండి
- ఇంఛార్జ్ ఈవో రమాదేవి వైఖరి మార్చుకోవాలి



**నాచారం (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం డివిజన్ పరిధిలో ఉన్న శ్రీ మహాకాళి సహిత మహాకాళేశ్వర దేవస్థానం లో ఈనెల 29 తేదీ శుక్రవారం హుండీ లెక్కింపు ఉంటుందని ఆలయ ఇంచార్జ్ ఈవో రమాదేవి బోర్డును ఏర్పాటు చేయడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆలయం ఏర్పాటు నుండి ఇప్పటివరకు ఎంతో లక్ష్మీప్రదంగా చూసుకుంటారని శుక్రవారం, మంగళవారం లలో హుండీ లెక్కింపు చేయడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం, మంగళవార లలో ఆలయ చరిత్రలో ఇప్పటివరకు హుండీ లెక్కింపు జరగలేదని ఇంచార్జ్ ఈవో రమాదేవి దృష్టికి తీసుకువెళ్లిన లెక్కచేయకుండా ఒంటెద్దు పోకడలతో ఆలయ ప్రతిష్టకు భక్తుల మనోభావాలను దెబ్బతీయడం కోసమే భక్తులు వద్దు అని చెప్పిన వినకుండా లెక్కింపు ఏర్పాటు చేయడం విడ్డూరంగా మారిందన్నారు. ఇదే కాకుండా అమ్మవారి ఆలయం కాబట్టి శుక్రవారం, మంగళవారం ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో ఉంటారు అలాంటప్పుడు హుండీ లెక్కింపుతో భక్తులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని వెంటనే ఉన్నత అధికారులు స్పందించి శుక్రవారం, మంగళవారం కాకుండా మరి ఇతర రోజులలో ఉండి లెక్కింపు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.


# ఇది ముమ్మాటికీ జగన్ సర్కారు చేసిన హత్యే: నారా లోకేశ్



**కడప (ప్రశ్న న్యూస్)** ఉమ్మడి కడప జిల్లాలో ఓ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడడం పట్ల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విచారం వ్యక్తం చేశారు. రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు, భార్య పద్మావతి, చిన్న కుమార్తె వినయ ఆత్మహత్యకు పాల్పడడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. తమ భూమిని వైసీపీ నేతలు కబ్జా చేయడంతో ఆ చేనేత కుటుంబం బలవన్మరణానికి పాల్పడిందని లోకేశ్ ఆరోపించారు. ఇది ముమ్మాటికీ జగన్ సర్కారు చేసిన హత్యేనని మండిపడ్డారు. ఆ కుటుంబానికి నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బీసీలపై జగన్ అండతో దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న వైసీపీ మూకలను చట్టం ముందు నిలబెట్టి శిక్షిస్తామని నారా లోకేశ్ హెచ్చరించారు.

# రాష్ట్రాన్ని డ్రగ్‌కు అడ్డాగా మార్చారు

- ఐదేళ్లలో గంజాయివనంగా మారిన ఎపి - జగన్ పాలనలో సర్వనావనం అయ్యింది
- రాష్ట్ర భవిష్యత్ కోసమే పొత్తులు - ఓట్లు చీలకుండా ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలి
- టిడిపి వర్క్ షాప్‌లో శ్రేణులకు చంద్రబాబు పిలుపు



**విజయవాడ (ప్రశ్న న్యూస్)** విశాఖ డ్రగ్స్ కేసులో నిందితులుగా ఉన్నది వైసీపీ నాయకులేనని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మరోమారు ఆరోపించారు. వైసీపీ నాయకులతో నిందితులకు సంబంధాలు ఉన్నాయనే విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసని అన్నారు. విజయవాడ టీడీపీ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ.. కూనం వీరభద్రరావుకు వైసీపీ నాయకులతో సంబంధాలున్నాయన్నారు. సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఫెక్సీల్లో జగన్, వైసీపీ నేతల ఫోటోలు ఉన్నాయని.. దీనికి సమాధానం చెప్పకుండా తిరిగి తమపై దాడి చేసేందుకు వైసీపీ ప్రయత్నం చేస్తోందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. గతంలో కాకినాడ ఎమ్మెల్యే డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటే.. ఆ కేసులో ఇప్పటిరవకు ఎటువంటి పురోగతి లేదన్నారు. వైసీపీ నేతల అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని.. ఈ ఎన్నికల్లో ప్రజలు జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. డ్రగ్స్ మాఫియా నుంచి ఆంధ్రప్రదేశ్‌ను కాపాడుకోవల్సిన అవసరం ప్రజలపైనే ఉందన్నారు. ఇకపోతే ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమని, ఎన్నికల యుద్ధంలో గెలిచి తీరాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చంద్రబాబు అధ్యక్షతన విజయవాడలో జరిగిన టీడీపీ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల్లో పొత్తు పెట్టుకోలేదని.. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసి ముందుకెళ్తున్నామన్నారు. వైసీపీ కుట్రలను రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టాలన్నారు. గెలుపే ధ్యేయంగా ముందుకెళ్లాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరపున ఏ అభ్యర్థి పోటీ చేసినా గెలిపించాలని, మూడు పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. రాజకీయ పార్టీ ప్రయోజనం కోసమో.. గెలిచే అభ్యర్థుల ప్రయోజనాల కోసం తాను ఆలోచించడం లేదని రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఆలోచిస్తున్నట్లు చెప్పారు. గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టడమే తన ముందున్న లక్ష్యమని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. చాలా కసరత్తు తర్వాత అభ్యర్థులను ఎంపిక చేశామన్నారు. సర్వేల ఆధారంగా టికెట్లు కేటాయించినట్లు తెలిపారు. పార్టీలో ఎప్పటినుంచో ఉంటున్న కొందరికి టికెట్లు ఇవ్వలేకపోయామని.. వైసీపీని బలంగా ఎదుర్కొనేందుకు కొన్ని నిర్ణయాలు తీసుకోవల్సి వచ్చినట్లు చంద్రబాబు వివరించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రతి కార్యకర్త, ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఓట్లు చీలకూడదనే లక్ష్యంతో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ముందుకు వచ్చారని మన లక్ష్యం కూడా అదేనని చంద్రబాబు తెలిపారు. పొత్తులపై అసత్యాలు ప్రచారం చేస్తూ వైసీపీ కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. వైసీపీ అసత్య ప్రచారాలను నమ్మకుండా.. కూటమి అభ్యర్థులనే రాష్ట్ర వ్యాప్తంగా గెలిపించాలని కోరారు. తాను 160 నియోజకవర్గాల్లో 160 సభల్లో పాల్గొంటానని.. 160 నియోజకవర్గాల్లో కూటమిని గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలని టిడిపి అధినేత చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో రౌడీయిజం, అధికార దుర్వినియోగం కనిపిస్తోందని చెప్పారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే తాము పొత్తు పెట్టుకున్నామని అదే అభిప్రాయంతో జనసేన ముందుకు వచ్చిందని తెలిపారు. పద్ధతి ప్రకారం రాజకీయం చేసిన వ్యక్తి పవన్ కల్యాణ్ అని అన్నారు. పొత్తులో భాగంగా 31 మందికి సీట్లు ఇవ్వలేకపోయామని సీట్లు రానివారు కష్టపడలేదని కాదు.. రాష్ట్రంకోసం త్యాగం చేస్తున్నారని చంద్రబాబు అన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588